# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 201, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -16 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## అడవి పందుల్లా రాష్ట్రాన్ని దోచుకున్నారు..

# సీఎం చంద్రబాబు ఫైర్

రుషికొండ ప్యాలెస్ చూస్తే నాకు కళ్ళు తిరిగాయి'.. సీఎం చంద్రబాబు

- ఒక్క ఛాన్స్ ఇవ్వండని అధికారం చేపట్టి.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు
- 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలవడం ఒక చరిత్ర అని చెప్పారు
- ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు
- భావితరాల బంగారు భవిష్యత్ కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది



: ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొన సాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## నారాయణ సంస్థలతో పోటీపడేలా ప్రభుత్వ కాలేజీలు తీర్చిదిద్దే ప్రయత్నం: మంత్రి లోకేశ్



- ప్రైవేటుసంస్థలకు దీటుగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు చేపడుతున్నామని వెల్లడి
- కూటమి ప్రభుత్వం వచ్చాక జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు పెరిగారన్న మంత్రి
- ఇండస్ట్రీ అవసరాల మేరకు డిగ్రీ విద్యార్థుల తయారీ దిశగా అడుగేస్తున్నట్లు వెల్లడి

## బుల్డోజర్‌తో తొక్కిస్తామని ముఖ్యమంత్రి అంటారా?: కిషన్ రెడ్డి ఆగ్రహం



- మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదన్న కిషన్ రెడ్డి
- పేదల ఇళ్లు కూల్చకుండానే మూసీ ప్రక్షాళన చేయవచ్చునని వ్యాఖ్య
- చర్చల ద్వారా పరిష్కారమయ్యే అంశం కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లిందన్న కేంద్రమంత్రి

మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే బుల్డోజర్‌తో తొక్కిస్తామని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అనవచ్చా? అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.


2లో


## రూ.10 లక్షల కోట్ల అప్పు ఎక్కడుందంటున్నారు... రండి చూపిస్తా: సీఎం చంద్రబాబు



- ఏపీ ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం
- అప్పులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- అప్పుల లెక్కలు చూపించి గుంజీళ్లు తీయిస్తానని వెల్లడి
- పిల్ల చేష్టలు వద్దంటూ వార్నింగ్



## సమగ్ర కుల గణన సర్వేలో తెలంగాణ దేశానికి దిక్సూచి : మంత్రి పొన్నం

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎలాంటి అనుమానాలు అవసరం లేద
- కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి స్వయంగా సర్వే లో పాల్గొని వివరాలు
- చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం అయి ప్రజలు వివరాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలి


2లో


# మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంగతి చెబుతాం

- శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లగచర్ల బాధిత రైతులను సంగారెడ్డి జైల్లో పరామర్శించారు
- గొడవ జరిగిన విషయం తెలిసి ఇంటికి వస్తే ఆయనను కూడా జైలుకు తీసుకొచ్చారు
- లగచర్లలో పేదల భూమి సేకరించే విషయంలో వాళ్లను సమిధలు చేస్తున్నారు
- ముఖ్యమంత్రి సోదరుడన్న ఒకే ఒక్క అర్హతతో తిరుపతి రెడ్డి కొడంగల్‌లో రాజ్యాంగేతర శక్తిగా మారాడని కేటీఆర్



హైదరాబాద్ : : మీరు ఉండేది ఐదేళ్లే..బీఆర్ఎస్ వాళ్లను టార్గెట్ చేసి అరెస్టు చేసి జైల్లో పెట్టారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అప్పుడు మీ సంగతి చూస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

## ఆమెను రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ ప్రభుత్వ అదృష్టం: ప్రధాని మోదీ



ఢిల్లీ : : భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనిదవిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌర వించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆది వాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ముర్ము పేరును ప్రతిపాదించగానే.. ఆమెను భారీ మెజారిటీతో మిగతా..2లో

## హైడ్రోజన్ రైల్ వచ్చేస్తుందోచ్..! ఆ రూట్‌లోనే ట్రయల్ రన్




న్యూఢిల్లీ : భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలు త్వరలోనే మన ముందుకు రాబోతోంది. హైడ్రోజన్‌తో నడిచే రైలు ట్రయల్ డిసెంబర్ 2024లో జరగనుంది. ఈ రైలు డీజిల్ లేదా విద్యుత్‌తో కాకుండా హైడ్రోజన్ ఇంధనంగా ఉపయోగించి నడుస్తుంది. 2030 నాటికి భారతదేశంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించాలనే మిగతా..2లో

## మోడీ పాలన అంత అసమర్థమా?.. కేంద్రమంత్రులకు వైఎస్ షర్మిల సంచలన లేఖ




అమరావతి : పెన్షనర్లకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇకనైనా పాటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ , కార్మిక శాఖమంత్రి మన్సూక్ మాండవీయ లకు లేఖ రాశారు. ఈ లేఖలో.. భారత సుప్రీంకోర్టు నవంబర్ 2022లో ఈపీఎస్ 95 పెన్షనర్‌లకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, మిగతా..2లో

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు




- బీజేపీ పెద్దలతో భేటీ అనంతరం శనివారం ఢిల్లీ నుంచి మహారాష్ట్రకు
- ఢిల్లీకి చేరుకుని పలువురు కేంద్ర మంత్రులతో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై భేటీ
- మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు

అమరావతి : : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ తరుపున ఎన్నికల ప్రచారానికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు రేపు శనివారం మహారాష్ట్ర చేరుకోనున్నారు. చంద్రబాబు నాయుడుశుక్రవారం ఢిల్లీకి చేరుకుని పలువురు కేంద్ర మంత్రులతో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన మిగతా..2లో

## గ్యాస్ ఛాంబర్‌లోకి ప్రవేశించినట్లుగా ఉంది: ఢిల్లీ కాలుష్యంపై ప్రియాంక గాంధీ



- ఢిల్లీలో వాయు కాలుష్యంపై ప్రియాంక గాంధీ తీవ్ర ఆందోళన
- వయనాడ్‌లో వాయు నాణ్యత సూచీ 35గా ఉందని వెల్లడి
- ఢిల్లీలో వరుసగా రెండో రోజు 400 దాటిన సూచీ

ఢిల్లీ : ఢిల్లీలో వాతావరణ పరిస్థితిపై ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. కేరళలోని వయనాడ్ నుంచి మిగతా..2లో

# పవన్ డెసిషన్ కి ఫుల్ సపోర్ట్!

- భావ ప్రకటన స్వేచ్ఛకు హద్దు ఉండాలని, అయితే అది హద్దులు దాటుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.
- ఎక్కడో ఒక చోట అడ్డుకట్ట పడాలని అది ఏపీ అసెంబ్లీ నుంచే మొదలు కావాలని పవన్ గట్టిగా కోరారు
- సోషల్ మీడియాలో వచ్చేఅనుచితమైన పోస్టింగును కట్టడి చేసేలా పదునైన చట్టం రావాలి
- దేశానికి మారదర్శకత్వం చేసిన ఘనత ఏపీతో పాటు దానిని ప్రతిపాదించిన పవన్ కి కూడా దక్కుతుంది


2లో




అమరావతి : ఏపీలోని టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన ఒక పాలసీ డెసిషన్ కి ఏకగ్రీవంగా మొత్తం సమాజం నుంచి మద్దతు దక్కుతోంది. ఇంతకీ ఆ డెసిషన్ ఏమిటి పవన్ ఏమిటి చెప్పారు, ఆయన చేసిన మిగతా..2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 16 - నవంబర్ - 2024

## నారాయణ సంస్థలతో పోటీపడేలా
# ప్రభుత్వ కాలేజీలు తీర్చిదిద్దే ప్రయత్నం: మంత్రి లోకేశ్

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటర్మీడియట్ విద్యలో పలు సంస్కరణలను తీసుకువస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. నారాయణ సంస్థలతో పోటీపడేలా ప్రభుత్వ కాలేజీలు తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. శాసనసభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ... గత ్రభుత్వంలో విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్ కూడా ఇవ్వలేదని, తాను మంత్రి అయ్యాక ఈ పుస్తకాలు ఇచ్చినట్లు తెలిపారు.కాలేజీలకు సరైన స్టాఫ్ ఇవ్వకుండా తెరవడం వల్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 15 వేల అడ్మిషన్లు పెరగడం శుభపరిణామం అన్నారు. విద్యార్థులను ఎ, బి, సి కేటగిరిలుగా విభజించి వెనుకబడి విద్యార్థుల కోసం బ్రిడ్జి కోర్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నారాయణ సంస్థలతో పోటీపడేలా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామన్నారు. ఇందుకోసం మంత్రి నారాయణను ఇన్‌పుట్స్ అడిగామని... నిన్న ఒక వర్క్ షాపునకు ఆయన ముఖ్యఅతిధిగా వచ్చి సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. స్కూలు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమావేశమై భవనాలు, ఫ్యాకల్టీ, మెటీరియల్‌పై మాట్లాడినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లకు ర్యాంకింగ్ మెకానిజం తెచ్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఫలితాలపై ఎప్పటికప్పుడు సమీక్షించి, తల్లిదండ్రులకు తెలియజేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం నిర్వహిస్తున్నామని, దీనికి ఎమ్మెల్యేలంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఎమ్మెల్యే... ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ఏం చేస్తే బాగుంటుందో మీరిచ్చే సలహాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. తగరపువలస డిగ్రీ కాలేజి కేజీబీవీ స్కూలులో రన్ అవుతోందని, త్వరలో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సింహాచలం స్కూల్ భవనాల నిర్మాణాన్ని ఆరునెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 169 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయన్నాని తెలిపారు. కానీ 49 నియోజకవర్గాల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు లేవని... 91 నియోజకవర్గాల్లో ఒకటి, 27 చోట్ల రెండు, 8 చోట్ల 3 డిగ్రీ కాలేజిలు ఉన్నట్లు తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో రెండు డిగ్రీ కాలేజీలు ఉన్నాయని, అయితే భీమిలిలో అడ్మిషన్ రేటు 73 శాతం ఉండగా, తగరపువలసలో 36 శాతం మాత్రమే ఉందన్నారు. ఏపీ వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు 50 శాతం దాటడం లేదన్నారు. ఐటీఐకి మాత్రం డిమాండ్ ఉందని, ఫ్యాకల్టీ, భవనాలు, మీడియం కరెక్టుగా లేకపోవడమే అడ్మిషన్ల తగ్గుదలకు కారణమన్నారు. డిగ్రీ కాలేజీలను ఇండస్ట్రీ సెంట్రిక్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

## బుల్డోజర్‌తో తొక్కిస్తామని
# ముఖ్యమంత్రి అంటారా?: కిషన్ రెడ్డి ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ పేదల ఇళ్లు కూల్చడానికి తాము వ్యతిరేకమన్నారు. పేదల ఇళ్లు కూల్చకుండానే మూసీ ప్రక్షాళన చేయవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద ఎంత డబ్బు ఉంది... ప్రక్షాళనకు ఎంత ఖర్చవుతుందో లెక్కలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన కోసం అవసరమైతే తామే మొదటి తట్ట ఎత్తుతాం... మొదటి పార తీస్తామన్నారు. బేగంపేట పర్యాటక భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. పంటలకు ఇస్తామన్న బోనస్ కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే పోలీసులతో పాటు ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. గతంలో ఫాం హౌస్ వీడియోలను ఉపయోగించుకొని బీఆర్ఎస్ పార్టీ ఎలా రాజకీయం చేసిందో... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరిస్తోందని ఆరోపించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. చర్చల ద్వారా పరిష్కారం కావాల్సిన విషయం కలెక్టర్ మీద దాడి వరకు ఎందుకు వెళ్లిందో ఆలోచించాలన్నారు. అసలు తెలంగాణలో ఇలాంటి అంశాలు ఎక్కడికి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ ఆదేశాలతో కమిషనర్‌ను బదిలీ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే చిత్తశుద్ధి అనేది లేదన్నారు. బీఆర్ఎస్ కూడా అక్కడి నుంచే పుట్టిందని, కాబట్టి ఆ పార్టీ డీఎన్ఏ కూడా అదేనని విమర్శించారు. మీరు మమ్మల్ని తిట్టినట్లు చేయండి... మేం మిమ్మల్ని విమర్శించినట్లు చేస్తామన్న తీరు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కనిపిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ఆరోపించారు. మన వద్ద మాత్రం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తెలంగాణ భారీగా నష్టపోతుందని హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ విమర్శలు, తిట్లతో రాజకీయాలు చేయాలనుకుంటున్నాయని, కానీ దాంతో ఒరిగేదేమీ లేదన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ నేతలు తిట్టినా, రాహుల్ గాంధీ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు తిట్టినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈరోజు తెలంగాణలో ధాన్యం, పత్తి కొనుగోలు జరుగుతోందంటే అందుకు కేంద్ర ప్రభుత్వమే కారణం అన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి మోదీ ప్రభుత్వం వల్లే జరుగుతోందన్నారు. కేంద్రం నిధులతోనే బస్తీ దవాఖానాలు నడుస్తున్నాయన్నారు. తాము కేసులకు భయపడేది లేదని... ఇలాంటి వారిని చాలామందిని చూశామన్నారు.

## రూ.10 లక్షల కోట్ల అప్పు ఎక్కడుందంటున్నారు...
# రండి చూపిస్తా: సీఎం చంద్రబాబు

అమరావతి : ఏపీ అప్పులపై సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో ప్రకటన చేశారు. మాట్లాడితే రూ.10 లక్షల కోట్ల అప్పు ఎక్కడుందని అంటున్నారని, మేమేదో తప్పు చెప్పాం అన్నట్టుగా మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్ర అప్పులపై ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చాలా స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఏపీ అప్పుల వివరాలను చంద్రబాబు సభకు వివరించారు. ప్రభుత్వ అప్పు- రూ.4,38,728 కోట్లు,,పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ (ఉద్యోగస్తుల డబ్బు)- రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ల అప్పులు- రూ.2,48,677 కోట్లు పౌర సరఫరాల కార్పొరేషన్ అప్పు- రూ.36,000 కోట్లు,విద్యుత్ రంగం- రూ.34,267 కోట్లు,అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ స్కీమ్ లు (కాంట్రాక్టర్లకు బకాయిలు)- రూ.1,13,244 కోట్లు,ఇప్పటికిప్పుడు ఉద్యోగులకు ఇవ్వాల్సింది- రూ.21,980 కోట్లు,నాన్ కంట్రి బ్యూషన్ టు సింకింగ్ ఫండ్- రూ.1,191 కోట్లు...ఇవన్నీ కలిపితే రూ. 9,74,556 కోట్లు ఇప్పటివరకు తేలిన అప్పులు... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంకా తవ్వితే ఎంత వస్తుందో నాకు తెలియదు అని వ్యాఖ్యానించారు. దివాలా తీశాం అని ప్రకటిస్తే... మా అప్పు కూడా ఉందని అందరూ వస్తుం టారని... తాము అలా చెప్పడంలేదని, గుంభనంగా ఏం చేయాలో అదే చేస్తున్నాం అని పేర్కొ న్నారు. ఇప్పుడు తాను చెప్పిన అప్పులు తప్పు అని ఎవరైనా అంటే... రండి... లెక్కలు చూపిస్తా అని చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ లెక్కలు చూపించిన తర్వాత గుం జీళ్లు తీయిస్తా అని హెచ్చరించారు. ప్రజా జీవితాన్ని దుర్వినియోగం చేయొద్దు... పిల్ల చేష్టలు వద్దు... లెక్కలు లెక్కలే... ఈ లెక్కలను ఎవరూ మార్చలేరు అని స్పష్టం చేశారు.

## సమగ్ర కుల గణన సర్వేలో
# తెలంగాణ దేశానికి దిక్సూచి : మంత్రి పొన్నం

హైదరాబాద్ : సమగ్ర కుల గణన సర్వే లో తెలంగాణ దేశానికి దిక్సూచి అని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి స్వయంగా సర్వే లో పాల్గొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% ప్రజా సర్వే ద్వారా మీ కుల బలమెంతో తెలిస్తే అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక వేయడానికి అవకాశం ఉంటుందని సర్వే కి సహకరించాలని, తెలంగాణ వ్యాప్తంగా కుల సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమగ్ర సర్వే ద్వారా ఎవరెంతో వారికంత ఆలోచనలతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సర్వే అనారోగ్యంతో ఉన్న మనిషి లోపాలను గుర్తించడానికి ఎక్స్ రే లాగా సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి ఉపయోగపడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం అయి ప్రజలు వివరాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంతకు ముందు దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలలో అమ్ముకోవాలి అని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ , తహసిల్దార్ దిలీప్ నాయక్ , ఎంపిడీవో వెంకటేశ్వర్లు, కొండపాక కుకునూర్ పల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్, పిఎసిఎస్ డైరక్టర్ బూర్గుల సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఛాంబర్‌లోకి ప్రవేశించినట్లుగా ఉంది
# : ఢిల్లీ కాలుష్యంపై ప్రియాంక గాంధీ

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ తిరిగి వచ్చానని ఇక్కడి వాతావరణ కాలుష్యం ఆందోళన కలిగిస్తోందన్నారు. వయనాడ్‌లో వాయు నాణ్యత సూచీ 35గా ఉండగా, ఇక్కడ మాత్రం ఓ గ్యాస్ ఛాంబర్‌లోకి ప్రవేశించినట్లుగా కనిపిస్తోందన్నారు. ఢిల్లీలో కాలుష్యం ఎప్పటికప్పుడు పెరుగుతోందన్నారు. పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఎంతో క్లిష్టమైన పరిస్థితి అన్నారు. పరిశుభ్రమైన గాలి కోసం అందరం కలిసి పార్టీలకు అతీతంగా పని చేయాల్సి ఉందని సూచించారు. కాగా, ఢిల్లీలో వరుసగా రెండో రోజు వాయునాణ్యత సూచీ 400 దాటింది. గురువారం ఉదయం వాయు నాణ్యత 428గా నమోదైంది. దీంతో కట్టడి చర్యల్లో భాగంగా ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-3 అమలు చేస్తున్నట్లు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ప్రకటించింది. ఈ ఆంక్షలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దాదాపు 300 విమాన సర్వీసులు ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.

# అడవి పందుల్లా రాష్ట్రాన్ని దోచుకున్నారు.. సీఎం చంద్రబాబు ఫైర్

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో ఉన్న అన్ని వ్యవస్థల్నీ గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు సీఎం చంద్రబాబు నాయుడు . బడ్జెట్ పై శుక్రవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులే రాష్ట్రానికి శాపంగా మారాయన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ ఆర్థికంగా నిలబెట్టాలనే కూటమిగా ఏర్పడి పోటీ చేసినట్లు తెలిపారు. 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలవడం ఒక చరిత్ర అని చెప్పారు. మోదీ, పవన్.. తనపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, దాన్ని నిలబెట్టుకునేందుకే తనకు శక్తి ఉన్నంతవరకూ కృషి చేస్తానని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో చాలా సమస్యల్ని ఎదుర్కొన్నామని, మనకు లోటు కరెంట్ ఉండేదని గుర్తు చేశారు. ఆ పరిస్థితి నుంచి మిగులు కరెంట్ పరిస్థితికి తీసుకొచ్చామన్నారు. 2019లోనూ తామే గెలిచి ఉంటే.. పోలవరం 2021లోనే పూర్తి చేసేవారమన్నారు చంద్రబాబు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని అధికారం చేపట్టి.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం జీఓలను ఆన్లైన్ పెట్టలేదు, కాగ్ నివేదికలు లేవు, స్కామ్ ల కోసం స్కీమ్ లు, దోపిడీ కోసం వ్యవస్థల్ని నాశనం చేశారు. విభజన నష్టం కంటే.. ఐదేళ్లలోనే ఎక్కువ నష్టం జరిగిందని ఆరోపించారు. వేరుశెనగ పంటను అడవి పందులు నాశనం చేసినట్లు.. రాష్ట్రాన్ని వైసీపీ నాశనం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. అడవిపందులను చూసినప్పుడల్లా తనకు రాష్ట్రంలో జరిగిందే గుర్తొస్తుందన్నారు. పంట నాశనమైతే మళ్లీ వేసుకునే అవకాశం ఉంటుంది.. కానీ.. ఇక్కడ అలాంటి అవకాశాలు లేకుండా చేశారన్నారు. సంపద సృష్టించే పనులు చేయకపోగా.. అన్ని రంగాలను తిరోగమనంలో పెట్టారని వివరించారు. రుషికొండ ప్యాలెస్ ను చూస్తే.. తనకు కళ్లు తిరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ధనంతో ఇన్నివందల కోట్ల ప్యాలెస్ లు కట్టడం ఎంతవరకూ సమంజసం అని ప్రశ్నించారు. ఆ ఒక్కటే కాకుండా.. ఫ్యామిలీ మెంబర్స్ కు కూడా బిల్డింగులు కట్టారన్నారు. పర్యావరణాన్ని విధ్వంసం చేసి.. ఇలాంటివి చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ ప్రకటన్నింటినీ వాళ్ల పేపర్లకే ఇచ్చుకునే పరిస్థితికి వచ్చి.. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్నారు. ఇప్పుడు ప్రజలంతా కష్టాల్లో ఉన్నారని, వారిని వదిలేసి పారిపోలేనన్నారు. భావితరాల బంగారు భవిష్యత్ కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని చెప్పారు.వైసీపీ హయాంలో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను చూస్తే నాకు కళ్ళు తిరిగాయని సీఎం చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో అడవి పందుల లాగా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని సీఎం చంద్రబాబు ఫైరయ్యారు. గతంలో పెట్టుబడులు పెడతామని వచ్చిన వారిని తరిమికొట్టారని విమర్శించారు. ఈ క్రమంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆగ్రహించారు. ఇక ఆ ప్యాలెస్‌లో కుటుంబ సభ్యులకు కూడా ఆఫీసులు కట్టారు. అంతటి అరాచక పాలన భరించలేక ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఏపీకి వచ్చి నాలుగైదు నెలలు ఉండి %చీణూ%ని గెలిపించి వెళ్లారు అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని నిలబెట్టాలనే ఉద్దేశంతోనే కూటమిగా ఏర్పడి పోటీ చేశామని అన్నారు. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలవడం ఒక చరిత్ర అని చెప్పారు. ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్, ప్రజలు నాపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని దాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి
# చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు

మొదటి పేజి తరువాయి

పలు కీలక అంశాలపై భేటీ అవుతారు. అనంతరం బీజేపీ పెద్దలతో భేటీ అనంతరం శనివారం ఢిల్లీ నుంచి మహారాష్ట్రకు బయలుదేరి ఎన్డీయే తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్సైతం రేపు మహారాష్ట్ర చేరుకుని ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రచారం చేస్తారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల ఎన్నికల ప్రచారాన్ని తెలుగు వారు అధికంగా ఉండే నియోజకవర్గాల్లో ఖరారు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20వ తేదీన జరగనున్నాయి. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బరిలో రెండు కూటముల మధ్య రసవత్తర పోరు జరుగుతుంది. ఇండియా కూటమిలోని ఎన్సీపీ (శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), కాంగ్రెస్ పార్టీలు కలగలిసి మహా వికాస్ అఘాడీగా ఏర్పాటయ్యాయి. ఎన్డీఏ కూటమిలోని ఎన్సీపీ (అజిత్ పవార్), శివసేన (షిండే), బీజేపీ కలిసి మహాయుతీగా అవతరించాయి. మహారాష్ట్రలో ఎలాగైనా అధికారాన్ని నిలుపుకోవాలని మహాయుతీ కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. దీంతో బీజేపీ, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్ష పార్టీల అధినేతలను ప్రచార బరిలోకి దించుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సైతం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తొలి విడత ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి రేపటి నుండి మళ్లీ మూడు రోజుల పాటు ప్రచారం చేయనున్నారు. ఈ ఎన్నికల్లో మహాయుతీని గద్దె దించి బీజేపీ ఫిరాయింపు, చీలిక రాజకీయాలకు గుణపాఠం చెప్పాలన్న లక్ష్యంతో మహా వికాస్ అఘాడీ భాగస్వామ్య పక్షాలు పట్టుదలగా ఎన్నికల సమరాన్ని సాగిస్తున్నాయి. మహారాష్ట్ర ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది నవంబర్ 23వ తేదీన ఫలితాల్లో తేలిపోనుంది.

## ఆమెను రాష్ట్రపతిని చేయడం
# ఎన్డీఏ ప్రభుత్వ అదృష్టం: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చిన విషయాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనులను ప్రారంభించిన ఘనత ద్రౌపది ముర్ముదేనని ఆయన కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని మోదీ చెప్పారు. బీహార్ లో నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన ప్రధాని.. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, వారి అభివృద్ధికి కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదివాసీలు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామని అన్నారు. ఆదివాసీ యువత క్రీడల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని ప్రధాని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని, బడ్జెట్‌ను రూ.25 వేల కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని తెలియజేశారు.

## హైడ్రోజన్ రైల్ వచ్చేస్తుందోచ్..!
# ఆ రూట్‌లోనే ట్రయల్ రన

మొదటి పేజి తరువాయి

దిశగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ హైడ్రోజన్ రైలును లాంచ్ చేశారు. శక్తిని ఉత్పత్తి చేయడానికి నీటిని ఉపయోగించే భారతదేశపు మొదటి రైలు ఇది. డీజిల్ లేదా ఎలక్ట్రిక్ ఇంజిన్లకు బదులుగా, ఈ రైలు హైడ్రోజన్ నుండి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఇండియన్ రైల్వేస్ కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు డీజిల్ ఇంజిన్‌ల వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని తొలగించడం కోసం హైడ్రోజన్ రైలును లాంచ్ చేస్తుంది. హైడ్రోజన్‌ని ఉపయోగించడం ద్వారా ఈ రైలు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ మొదలైన కాలుష్యాన్ని విడుదల చేయదు. ఈ రైళ్లు డీజిల్ ఇంజిన్‌ల కంటే 60 శాతం తక్కువ శబ్దాన్ని ఉత్పత్తి చేస్తాయి. భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా 35 హైడ్రోజన్ రైళ్లను లాంచ్ చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. హైడ్రోజన్ రైలుకు సంబంధించిన మొదటి ట్రయల్ రన్ హర్యానాలోని జింద్-సోనిపట్ మార్గంలో ఉంటుంది. ఇది దాదాపు 90 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇది కాకుండా, డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటైన్ రైల్వే, కల్కా-సిమ్లా రైల్వే వంటి వారసత్వ పర్వత రైలు మార్గాలు కూడా ఉన్నాయి. ఈ రైలు గరిష్ట వేగం గంటకు 140 కిలోమీటర్లు ఉంటుంది. అందువల్ల ప్రయాణికులు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించగలరని నిపుణులు చెబుతున్నారు. ఒకసారి ఇంధనం నింపితే రైలు 1,000 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. ఈ రైలుకు ప్రతి గంటకు దాదాపు 40,000 లీటర్ల నీరు అవసరమవుతుంది. దీని కోసం ప్రత్యేక నీటి నిల్వ సౌకర్యాలు నిర్మిస్తారు. అలాగే ఒక్కో హైడ్రోజన్ రైలు ఖరీదు దాదాపు రూ.80 కోట్లుగా ఉంటుందని అంచనా.

## మోడీ పాలన అంత అసమర్థమా?..
# కేంద్రమంత్రులకు వైఎస్ షర్మిల సంచలన లేఖ

మొదటి పేజి తరువాయి




కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ దీనిపై ఎటువంటి చర్య తీసుకోలేదని తెలిపారు. దీని వలన వేలాది కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ ఆలస్యం పేలవంగా ఉన్న మీ పాలనను ప్రతి బింబిస్తుందని వ్యాఖ్యానించారు. అలాగే ఈపీఎఫ్ఓ ఆర్థిక లావాదేవీల విషయంలో ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థగా పరిగణించబడే క్లయింట్ బేస్ సంస్థ అని అన్నారు. ఇక 1990వ దశకంలో ప్రవేశపెట్టిన పథకం కాల క్రమేణా నిర్వీర్యమైపోతోందని, పెన్షనర్లు సరిపడా పింఛన్లు రాక బాధపడుతున్నారని పేర్కొ న్నారు. ఈ సంస్థ పదవీ విరమణ పొందిన వారి నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారికి బకాయిలు పెట్టిందని, ఏడాది కాలంగా పింఛన్లు వారికి అందలేదని స్పష్టం చేశారు. అంతేగాక ఈపీఎఫ్ఓ సంస్థ సీని యర్ సి టిజన్ల సంక్షేమాన్ని విస్మరించిందని, ఈ సమస్యను పరిష్కరించడంలో మోడీ పాలన అంత అ సమ ర్థమా? దీనికి ఎవరు జవాబుదారీ? అని ప్రశ్నించారు. ఇక ఇందులో తక్షణ జోక్యం చేసుకొని వారి సమ స్యలు పరిష్కరించాలని నిర్మలా సీతారామన్, మన్సుఖ్ మాండవీయాలను వైఎస్ షర్మిల లేఖ ద్వారా విన్నవించారు.

## మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంగతి చెబుతాం

మొదటి పేజి తరువాయి

శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లగచర్ల బాధిత రైతులను సంగారెడ్డి జైల్లో పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ%ొ% కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల బాధితులను కలవటం జరిగిందన్నారు. గతంలో ఫార్మా అంటే కాలుష్యం అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ విధంగా 3 వేల ఎకరాలు తీసుకుంటున్నాడని ఆరోపించారు. లగచర్లలో పేదల భూమి సేకరించే విషయంలో వాళ్లను సమిధలు చేస్తున్నారని ఆరోపించారు. లక్షల రూపాయల విలువ చేసే భూములను అడ్డికి పావు శేరు ఇస్తామంటే ఎలా ఒప్పుకుంటామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. లగచర్ల సహా భూమి కోల్పోతున్న రైతులు తీవ్రంగా రోదిస్తున్నారని, కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబంధులా వచ్చి పేదల భూములను కొల్లగొడుతున్నాడని విమర్శించారు. “జైల్లో ఇప్పుడు మేము 16 మందిని కలిశాం. వాళ్ల బాధ చెప్పలేని విధంగా ఉంది..అందులో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. రేవంత్ రెడ్డి పెట్టిన కులగణన కార్యక్రమంలో ఉన్న ఉద్యోగిని సాయంత్రం దాడిలో పాల్గొన్నాడంటూ తీసుకెళ్లారని, ఇంకొక తమ్ముడు వనపర్తిలో చదువుకుంటున్నాడు. గొడవ జరిగిన విషయం తెలిసి ఇంటికి వస్తే ఆయనను కూడా జైలుకు తీసుకొచ్చా”రన్నారు. సంఘటనతో సంబంధం లేని వాళ్లను జైల్లో పెట్టారని విమర్శించారు. ముందు 60, 70 మందిని అరెస్ట్ చేశారని, దాడి చేసిన వాళ్లలో కాంగ్రెస్ నాయకులే ప్రధానంగా ఉన్నారన్నారు. దుద్యాల కాంగ్రెస్ అధ్యక్షుడి అనుచరులు దాడి చేశారని బాధితులు చెబుతున్నారని, కానీ పోలీసులకు మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఫోన్‌లో డైరెక్షన్స్ ఇచ్చి వీళ్లను కొట్టించాడని ఆరోపించారు.

రాజ్యాంగేతర శక్తిగా మారిని ముఖ్యమంత్రి తమ్ముడు.. :- ముఖ్యమంత్రి సోదరుడన్న ఒకే ఒక్క అర్హతతో తిరుపతి రెడ్డి కొడంగల్‌లో రాజ్యాంగేతర శక్తిగా మారాడని కేటీఆర్ ఆరోపించారు. కలెక్టర్ సహా పోలీసులు, అధికారులు ఆయన ముందు మోకరిల్లే విధంగా రారాజుగా వ్యవహరిస్తున్నాడన్నాడని ఆరోపించారు. కొడంగల్‌లో ముఖ్యమంత్రిది ఏమీ నడవదంట..అంతా తిరుపతి రెడ్డిదే చెల్లుతదని చెబుతున్నారన్నారు. నిజానికి దాడి చేసిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారు. భూములు పోతాయని వాళ్లే అధికారులపై దాడి చేశారన్నారు. కానీ అరెస్ట్ చేసిన 70 మందిలో ఎవరెవరు బీఆర్ఎస్ వాళ్లు ఉన్నారని గుర్తించి 21 మందిని మాత్రమే చిత్రహింసలు పెట్టి కేసులు పెట్టారని ఆరోపించారు. మిగతా కాంగ్రెస్ వాళ్లను వదిలేశారు.. కానీ దాడి జరిగిన వీడియోల్లో కాంగ్రెస్ వాళ్లు కనబడుతున్నారని, ఈ దాడి మొత్తం బీఆర్ఎస్ వాళ్లు మాత్రమే చేశారని చెప్పాలని కుట్ర చేస్తున్నారన్నారు. వాళ్ల చేతగానితనాన్ని, అధికారులకు, ప్రభుత్వానికి జరిగిన పరాభవానికి ఏం చెప్పాలో తెలియక దీనికి రాజకీయ రంగు పులిమారని విమర్శించారు. 21 మంది రైతులు అంతా కూడా పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులే అని, వికారాబాద్ ఎస్పీ, సీఐలు, ఎస్ఐలు చిత్ర హింసలు పెట్టారని, వారిని మూడు మూడు గంటలపాటు విపరీతంగా కొట్టారన్నారు. మెజిస్ట్రేట్ ముందు కొట్టారని చెబితే మళ్లీ కొడతామని అమానవీయంగా వ్యవహరించారని వాళ్లు మాకు చెప్పారని, తీవ్రవాదులను పట్టుకొనేందుకు వెళ్లినట్లు డోర్లను తంతు పోలీసులు ఊర్లో భయానక వాతావరణ సృష్టించారని ఆరోపించారు. అదే విధంగా కొంతమంది కాంగ్రెస్ పార్టీ వాళ్లు తాగి బూతులు మాట్లాడుతూ ప్రజలపై దాడులు కూడా చేశారన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మీరుండేది ఐదేళ్లు మాత్రమే.. అధికారం శాశ్వతమని భావించకండి అన్నారు. నువ్వు చక్రవర్తివి కాదు. నీలాంటి చాలా మంది చూశాం. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే నీ పదవి ఎప్పుడు ఊడుతుందో కూడా తెలియదు అది గుర్తించుకోవాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతుల భూములు గుంజుకుంటా అంటే మేము ఊరుకోమని, రేవంత్ రెడ్డిపై ఇవాళ కొడంగల్ మర్లవడ్డది, రేపు తెలంగాణ మొత్తం మర్లవడుతదన్నారు.

దాడులపై రాజకీయం చేస్తున్న ముఖ్యమంత్రి.. :- లగచర్ల ఘటనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని, కావాలంటే మమ్మల్ని జైల్లో పెడితే పెట్టు. మేము అధికారంలో వచ్చాక నిన్ను ఏం చేయాలో అది చేస్తామని హెచ్చరించారు. రైతులను వదిలేయ్..నువ్వు అరెస్ట్ చేయించిన 21 మంది రైతుల కుటుంబాల ఉసురు నీకు, నీ పార్టీకి తాకుతుందని శాపనార్థాలు పెట్టారు. ఏ పేద ప్రజల ఓట్లతో గెలిచావో ఆ పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్న నీకు వాళ్ల ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. 21 మంది రైతులు బయటకు వచ్చే వరకు బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాఘవేంద్ర అనే ఉద్యోగి తన ఉద్యోగం కోసం భయపడుతున్నాడని, ఆయన ఉద్యోగం పోకుండా అవసరమైతే సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్తామన్నారు. మిగతా బాధిత రైతులకు కూడా చెబుతున్నా మీరు భయ పడవద్దని, ఇంతకంటే మిమ్మల్ని వాళ్లు ఏం చేసేది లేదు.. ధైర్యంగా ఉండాలని సూచించారు. తన వైఫల్యాలను తప్పించుకోవడానికే రేవంత్ రెడ్డి ఈ డ్రామాలు చేస్తున్నాడని, 60, 70 లక్షలు విలువ చేసే భూమికి 10 లక్షలు ఇస్తా అంటే రైతులు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు. అదే విధంగా సంగారెడ్డి న్యాల్కల్ వద్ద కూడా భూసేకరణ విషయంలో కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని, కేసీఆర్ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్‌లో 14 వేల ఎకరాలు సేకరిస్తే దాన్ని వద్దని ఆ భూముల్లో ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ చేస్తు న్నాడని ఆరోపించారు. ఫార్మా విలేజ్ పేరుతో తన కుటుంబ సభ్యులకు భూములు కట్టబెట్టే కుట్ర చేస్తు న్నాడని, పేదలు, కాంగ్రెస్ ప్రభుత్వ బాధితుల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉం టుందన్నారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు చింత ప్రభా కర్, అనిల్ జాదవ్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, పార్టీ సీనియర్ నాయకులు జాన్సన్ నాయక్, ఎమ్మెల్యే మానిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ డెసిషన్ కి ఫుల్ సపోర్ట్!



ఆ ప్రతిపాదిత విధాన ప్రకటన ఏమిటి అన్నది కనుక చూస్తే ఏపీ శాసన సభలో గురువారం జరిగిన ప్రొసీడింగ్స్ లోకి వెళ్లాలి. / పవన్ కళ్యాణ్ సభలో డిప్యూటీ స్పీకర్ గా రఘురామ క్రిష్ణం రాజుని అభినందించే కార్యక్రమంలో మాట్లాడుతూ సోషల్ మీడియా పోస్టింగుల మీద కీలక వ్యాఖ్యలు చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛకు హద్దు ఉండాలని, అయితే అది హద్దులు దాటుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా పేరిట అనుచిత అసభ్యకరమైన పోస్టింగులు పెట్టే సైకో శాడిస్టిక్ నేచర్ ఎక్కువ అయిందని ఆయన అన్నారు. అంతే కాదు తల్లిని చెల్లిని కుటుంబంలోని మహిళలను సైతం చూడకుండా విచ్చలవిడిగా అసభ్యకరమైన పోస్టింగులు పెడుతున్నారని ఆయన అన్నారు. దీనికి ఎక్కడో ఒక చోట అడ్డుకట్ట పడాలని అది ఏపీ అసెంబ్లీ నుంచే మొదలు కావాలని పవన్ గట్టిగా కోరారు. ఈ రోజుల సామాజిక విప్లవం బాగా అధికమైనదని అయితే అది చెడు ప్రభావానికి దారి తీయరాదు అని పవన్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చేఅనుచితమైన పోస్టింగును కట్టడి చేసేలా పదునైన చట్టం రావాలని ఆయన గట్టిగానే కోరారు అయితే దీని మీద ఏపీ సమాజం మొత్తం మీద మంచి స్పందన ఆయనకు లభించింది. పవన్ మాట్లాడింది ఆయన కోరుకుంటున్నది నూరు శాతం కరెక్ట్ అని అంతా అంటున్నారు. సోషల్ మీడియా పోస్టింగులు దారుణంగా ఉంటున్నాయని సమాజంలో అత్యధికులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కోరుకుంటున్న విధంగా కనుక బలమైన చట్టం వస్తేనే వీటికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడు తుందని అంతా అంటున్నారు అదే టైం లో పెద్ద చిన్నా చూడకుండా ఆడా మగ తేడా లేకుండా కనీస విచక్షణ అన్నది కోల్పోయి సామాజిక మాధ్యమాలలో అరాచకంగా పెడుతున్న పోస్టింగులతో ఎంతో మంది మానసికంగా కుంగిపోతున్న నేపథ్యం ఉందని అంతున్నారు. పవన్ ప్రకటన తరువాత సినీ రంగం సాఫ్ట్ వేర్ రంగం నుంచి కీలకమైన ఇతర రంగాలకు చెందిన వారి మద్దతు అధికంగా వస్తోంది. పవన్ ప్రతిపాదించిన సోషల్ మీడియా అబ్యూజ్ ప్రొటెక్షన్ అనే చట్టాన్ని చాలా తొందరగానే తీసుకు రావాలని అంతా కోరుతున్నారు. ఇక్కడ పవన్ ఈ చట్టం గురించి చెబుతూ ప్రజాస్వామ్యం స్ఫూర్తి గురించి కూడా చెప్పారు ప్రజాస్వామ్యంలో సమ్మతి వెనక అసమ్మతి ఉం టుందని భిన్న అభిప్రాయాలు వాదనలు ఉంటాయని అదే అసలైన ప్రజాస్వామ్యమని ఆయన అంటూనే వాటిని సైతం దాటేసి ఇష్టారాజ్యంగా దారుణమైన పోస్టింగులు పెట్టడం అంటే సమాజం ఎటు పోతోంది అని అంతా అంటున్న నేపథ్యం ఉంది. ఏది ఏమైనా పవన్ స్టేట్మెంట్ కి మాత్రం అంతా జై కొడుతున్నారు. ఇలాంటి చట్టం కనుక ఏపీ లో వస్తే అది దేశంలోనే మొదటిది అవుతుంది. అలా దేశానికి మారదర్శకత్వం చేసిన ఘనత ఏపీతో పాటు దానిని ప్రతిపాదించిన పవన్ కి కూడా దక్కుతుందని అంతా అంటున్నారు.

## పోలవరం సచివాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కూటమి నాయకులు



పోలవరం /నవంబర్ 15(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం మండలం రెవెన్యూ గ్రామానికి సంబంధించి పోలవరం వన్ మరియు పోలవరం 3 రైతు సేవ కేంద్రాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చర్చించిన ఈ సీజన్ కి సంబంధించి ధాన్యం



అమ్ముకునే రైతులు వారికి నచ్చిన మిల్క్ సెలెక్ట్ చేసుకుని ధాన్యం విక్రయాలు జరపవచ్చు. ప్రభుత్వ మద్దతు కింటాకు 2,300 రూపాయలు సాధారణ రకం %డ% గ్రేడ్ ఏ 2320 రూపాయలు గా నిర్ణయించినారు. ధాన్యం విక్రయించిన రైతులందరూ కూడా కొనుగోలు కేంద్రాల్లో మీరు విక్రయించిన ధాన్యానికి ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ కాపీ తీసుకొని వలెను. హమాలీ చార్జీలు, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలియజేయడమైనది. రైతులందరూ కోత కోసిన తదుపరి గోను సంచులను ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. కొనుగోలు కేంద్రాలు వినియోగించుకున్న తర్వాత రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకొనవలెను.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 71 వ సహకార వారోత్సవాలు జరుపు కుందాం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ కదారి అయిలన్న కురుమ



కరీంనగర్,జనం రిపోర్టర్,నవంబర్ 15: 71వ భారత సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తేది వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రామ స్థాయిలోని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పర్సన్ ఇన్చార్జీలు ఈ వారం రోజులపాటు సహకార జెండాలను ఆవిష్కరించవలసిన అవసరం ఉన్నదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సహకార యూనియన్ జిల్లా మాజీ డైరెక్టర్ కదారి అయిలన్న కురుమ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొదటి రోజు 14న సహకార సంఘాలు అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను వివరించడం, 15న నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన, 16న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన నైపుణ్యాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, 17న సహకార సంస్థల వ్యాపార ప్రాయోజిత సంస్థలుగా రూపాంతం, 18న సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, 19న మహిళలు యువత బలహీన వర్గాలకు సహకారం అందించడం, 20న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన సహకార సంఘాల పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించుట ఈ సహకార జెండా పండుగ సందర్భంగా పరస్పర సహకారంతో ఒకరికి ఒకరు తోడునీడగా ముఖ్యంగా వెనుకబడిన తరగతుల వారిని ముందుకు తీసుకురావడానికి సహకార సంఘాల పాత్ర కీలకమైనదని ప్రతి సంవత్సరం ఈ సహకార వారోత్సవాలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుంది.

## సాంప్రదాయాలను ఆచరిస్తే శాంతి జీవనం

శ్రీరామ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో

దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు



హసన్ పర్తి మండలం నవంబర్ 15 జనం రిపోర్టర్: సనాతన సంప్రదాయాలను ఆచరిస్తే జీవకోటికి శాంతి సమాధానం,ఆనందం,ఆరోగ్యం కలుగుతుందని శ్రీరామ సత్యనారాయణ స్వామి దేవాలయం నిర్వాహకులు దాసరి శ్రీనివాస్ అన్నారు.గ్రేటర్ వరంగల్ పరిధి మూడవ డివిజన్ హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న శ్రీ రామ సత్యనారాయణ స్వామి దేవాలయం లో శుక్రవారం కార్తీక పౌర్ణమి ఉత్సవాలను దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తం అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.... సనాతన సంప్రదాయాలను ఆచరిస్తే జీవకోటికి శాంతి ఆనందం ఆరోగ్యం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో వరంగల్ జిల్లా ప్రజ లు సుఖసంతోషాలతో ఉండాలని ఆనందంగా జీవించాలని కృపాకటాక్షం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు , భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు స్వామి సన్నిధిలో వ్రతాలు చేసి మొక్కలు చెల్లించారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 29వ తేదీన దీపోత్సవం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి ప్రజల కు పూజ కావలసిన సామాగ్రిని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఇట్టిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కృపల్ కృష్ణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పెనుమూడిలో జగజ్జీవన్ రామ్ బయోపిక్



రేపల్లె,నవంబరు 15 జనం రిపోర్టర్ : :గతవారం రోజులుగా తెనాలి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్న జగజ్జీవన్ రామ్ బయోపిక్ షూటింగ్ శుక్రవారం పెనుమూడి.రేవు దగ్గర జరిగింది.ఇందులో సీనియార్ నటుడు నరసింహరాజు,ముంబై నటి కావ్య కీర్తి, ఎర్రబాబు, జర్నలిస్ట్ భాస్కర్ లు నటించినట్లుగా దర్శకుడు దిలీప్ రాజా మీడియాకు తెలిపారు.బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో జరిగిన సంఘటనను చిత్రీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.దళిత యువతి అగ్రహారం చెరువులో మంచినీళ్లు తాగిందని ‘ పాండే’ మనుషులు ఆమెను లాక్కెల్లి ముంతలో మూత్రంపోసి తాగించిన సన్నివేశాన్ని చిత్రీకరించినట్లు దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.దళిత యువతి తండ్రిగా నరసింహరాజు,పాండే గా వేమూరు విజయభాస్కర్,బ్రహ్మం నటించారని ఆయన చెప్పారు.కాగా జగజ్జీవన్ రామ్ సినిమాలో ఆరుగురు ఎమ్మెల్యేలు నటిస్తున్నట్లు తెలియజేశారు.డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ మురళి, మేకప్ జనార్ధన్, ఆర్ట్ డైరెక్టర్ రత్నాకర్ కనపర్తి, ప్రొడక్షన్ మేనేజర్ మునిపల్లి శ్రీకాంత్ ,సహాయ దర్శకుడు నరేష్ స్వామి, హాజీ ప్రధాన సాంకేతికవర్గం కాగా కథ,మాటలు, స్క్రీన్ ప్లే , దర్శకత్వం దిలీప్ రాజా .2025 లో జగజ్జీవన్ రామ్ సినిమాని విడుదల చేస్తామని ఎగ్జిక్యూటివ్ నిర్మత ప్రదీప్ దోనేపూడి చెప్పారు...

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బాసర త్రిబుల్ ఐటీ లో స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

గ్రేటర్ హైదరాబాదులో శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి.

ఏఐఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున.




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 15,(జనం రిపోర్టర్): శుక్రవారం నాడు ఏఐఎఫ్ డి స్ గ్రేటర్ హైదారాబాద్ జిల్లా కమిటీ సమావేశం మియాపూర్,ఎం సి పి ఐ (యు )పార్టీ కార్యాలయం ఎం ఎ నగర్ లో వల్లెపు దినేష్, అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డం నాగార్జున ముఖ్యులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా గడ్డం నాగార్జున,మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో మరియు వివిధ సందర్భాల్లో మేము అధికారతంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది. విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, కొనసాగుతున్నారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి, వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కళాశాలలో విచ్చలవిడిగా లక్షల ఫీజులు తీసుకుంటూ విద్యార్థులనూ ర్యాంకుల పేరిట ఇబ్బంది గురిచేసి ఆత్మహత్యలకు ప్రేరేపించే విధంగా టార్చర్ పెట్టడం వల్ల విద్యార్థిని విద్యార్థులు శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలో ఆత్మహత్యలకు పాల్పడతావున్నారు దీనిపైన సమగ్రమైన విచారణ చేసి శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలను పర్మిషన్ రద్దుచేసి యాజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లే మురళి,రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూపాయలు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున రేవంత్ రెడ్డి, తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. సమావేశానంతరం గ్రేటర్ హైదరాబాద్ కన్వీనింగ్ కమిటీ వేయడం జరిగింది గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా-ముత్తెనగరి శ్రీకాంత్,ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్య ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మైదం శెట్టి రమేష్, శ్రీకాంత్, రాజేంద్ర, వంశీ, దినేష్, వెంకటేష్,జావిద్, తదితరులు పాల్గొన్నారు..

## డిసెంబర్ 11న విజ్ఞాన్స్‌లో అంతర్జాతీయ సెమినార్.



పొన్నూరు నవంబర్ 15. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 11 నుంచి మూడు రోజుల పాటు అంతర్జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ సెమినార్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ వర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, న్యూఢిల్లీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఐఎఫ్‌సీపీఏఆర్ (ఇండో%-%ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్), సీఈఎఫ్ఐపీఆర్ఏ (సెంటర్ ఫ్రాంకో%-%ఇండీన్ పౌర్ లా ప్రమోషన్ డీ లా రీసెర్చ్ అవంకీ)ల ఆర్థిక సౌజన్యంతో జాయింట్ ఇండో%-%ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ సెమినార్ ఆన్ “ ఎక్స్‌ప్లోరింగ్ కాంటెంపోరరి విస్తాస్ ఇన్ అప్లైయింగ్ (ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా ఇండస్ట్రీ: ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్” అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫ్రాన్స్ దేశంలోని లయోన్%-% యూనివర్సిటీ క్లాడే బెర్నార్డ్ నుంచి డాక్టర్ అనిస్ తిలి, యూనివర్సిటీ ఆఫ్ గ్రెనోబెల్ నుంచి ప్రొఫెసర్ జీన్%-%ఫ్రాంకోయిస్ పాయిస్సన్, ఇన్సా డీ రౌన్ నుంచి ప్రొఫెసర్ థామస్ పాయిస్సన్, యూనివర్సిటీ ఆఫ్ డీ రౌన్ నుంచి డాక్టర్ టటైన బెస్సెట్, ఐఐటీ కాన్పూర్ నుంచి పద్మశ్రీ ప్రొఫెసర్ వీకే.సింగ్, ఐసీటీ ముంబాయి నుంచి ప్రొఫెసర్ ఎం.లక్ష్మి కాంతం, యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేఎస్.రంగప్ప, ఐఐఎస్‌సీ బెంగళూరు నుంచి ప్రొఫెసర్ ఏటీ బిజు, ఐఐఎస్ఈఆర్ భోపాల్ నుంచి ప్రొఫెసర్ నితిన్ టీ పాటిల్, హెచ్‌సీయూ నుంచి ప్రొఫెసర్ డీబీ.రామాచారి, ఐఐటీ కాన్పూర్ నుంచి ప్రొఫెసర్ ఎస్.బాస్కర్, ఐఐటీ మద్రాస్ నుంచి ప్రొఫెసర్ జీ.శేఖర్, ప్రొఫెసర్ జీ.రమేష్‌లు విచ్చేస్తున్నారని వెల్లడించారు. బ్రౌచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్నిఅలవర్చుకోవాలి

### - ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు



(కాకుమాను నవంబర్ 15 జనం రిపోర్టర్): 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం పెదనందిపాడు, శాఖా గ్రంధాలయం నందు పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు మాట్లాడుతూ గ్రంధాలయాలు మానవ జీవిత రూపు రేఖల్ని మార్చే అద్భుత శక్తి కలవని పేర్కొన్నారు. ప్రజలందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పుస్తక పఠనం ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అశోక హైస్కూల్ డైరెక్టర్ పోపూరి లక్ష్మీనారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎన్ శివప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, బోరుగడ్డ శాంసన్ ,కొర్రపాటి సువార్త సుహాసిని, దోప్పలపూడి రమేష్ బాబు, చిరంజీవి, వెంకట్, కె మంజుల,ఎం బుజ్జి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే వతతూ లక్ష్యం ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



ఏలూరు /నవంబర్ 15(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం ప్రజా



దర్బార్ నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. తనకు చట్టసభలో అడుగుపెట్టే అవకాశం కల్పించిన పార్లమెంట్ నియోజక వర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి మండలంలో నెలకొన్న సమస్యలతో కూడిన జాబితా సిద్ధం చేశామని, ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతున్న విద్యార్థులపై కేసు నమోదు చేసిన హసన్ పర్తి పోలీసులు

హసన్ పర్తి మండలం నవంబర్ 15 జనం రిపోర్టర్: నమ్మదగిన సమాచారం మేరకు శీలం రవి ఎస్.ఐ హసన్పర్తి మరియు వారి సిబ్బంది ఎస్.ఆర్ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వెనకాల కొంతమంది విద్యార్థులు గంజాయి తాగుతున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా హాస్టల్ వెనకాల గల స్థలంలో నలుగురు విద్యార్థులు గంజాయి తాగుతూ ఉండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి గంజాయి 24 గ్రాములు మరియు వారు గంజాయి తాగడానికి ఉపయోగించిన బాటిల్లు సీజ్ చేయడం జరిగింది. అట్టి నలుగురి వ్యక్తులు పేర్లు తెలుసుకోగా శివ సాయి, సాత్విక్ రెడ్డి, దినేష్, దక్షి రెడ్డి ఈ నలుగురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. హసన్ పర్తి పోలీసు వారు తెలియజేశారు

## సి సి ఐ కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి

(కాకుమాను నవంబర్ 15 జనం రిపోర్టర్): వట్టిచెరుకూరు మండలం కుర్నూతల గ్రామంలోని గాయత్రి జిన్నింగ్ మిల్లులో శుక్రవారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తో కలిసి ప్రారంభించారు.అనంతరం కేంద్రంలో పత్తి బేళ్లను పరిశీలించి టెస్టింగ్ పరికరముతో పరీక్షించారు.సిసిఐ ద్వారా ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇస్తుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో కూటమి శ్రేణులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం సమన్వయకర్తగా పల్లాల రామలక్ష్మి



రాజవొమ్మంగి, నవంబర్ 15 జనం రిపోర్టర్:జాతీయ కాంగ్రెస్ పార్టీ రంపచోడవరం నియోజకవర్గం సమన్వయకర్త (కోఆర్డినేటర్) గా పల్లాల రామలక్ష్మిని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శతక బుల్లి బాబు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నియమించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుల్లి బాబుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ రంపచోడవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ పల్లాల రామలక్ష్మి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను కష్టపడి పని చేసే వారికి పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని మేం పూర్తిగా నమ్ముతున్నాను అని శుక్రవారం రాజవొమ్మంగి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అలీ షేక్ అన్నారు

## ధూళిపాళ్లకు స్థానం దక్కలేదని ఎస్సీ, కాపు వర్గాలు ఆగ్రహం..



పొన్నూరు /నవంబర్ 15(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ0 ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు మంత్రివర్గం, నామినేటెడ్ పదవుల లో స్థానం దక్కకపోవడంతో పొన్నూరులో ఆ పార్టీ శ్రేణులు అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పొన్నూరు పట్టణంలోని తెదేపాఎస్సి,కాపు సామాజిక శ్రేణులు ప్రసార మాధ్యమాల ద్వారా తమ వ్యతిరేక గళాన్ని వెల్లబుచ్చారు.ఆరుసార్లు జిల్లాలో ఎమ్మెల్యే గావిన్నికైన ధూళిపాళ్ల పై అధిష్టానం చిన్న చూపు చూడటం వారు అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, వైయస్సార్ పార్టీ ప్రభుత్వాలలో నియోజకవర్గ ప్రజా సమస్యలపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేసిన ధూళిపాళ్లపై అధిష్టానానికి చిన్న చూపు ఏమిటని వారు బహిరంగంగా ప్రశ్నించారు. ధూళిపాళ్లకు అధిష్టానం సముచిత స్థానం ఇచ్చేవరకు తాము బహిరంగంగా గళం విప్పుతామని మీడియా సమావేశంలో తెలిపారు. నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల కు మద్దతుగా ముస్లిం మైనారిటీలు, ప్రజలు బలహీనంగానే అధిష్టానంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం జ్ఞానోదయం చెంది తిరుగులేని నాయకుడు ధూళిపాళ్లకు అధిష్టానం న్యాయం చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పట్టణ పేదరిక నిర్మూలన కోసం మెప్మా పని చేస్తుంది

అద్దంకి /నవంబర్ 15(జనం రిపోర్టర్): పట్టణ పేదరిక నిర్మూలన కోసం మెప్మా పని చేస్తున్నదని అద్దంకి మెప్మా సీఈవో శ్రీలత అన్నారు. శుక్రవారం మెప్మా కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 0 వడ్డీ రుణాలు మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచామని అన్నారు. ఆర్థిక స్వావలంబన కోసం గ్రూపు లకు బ్యాంకు ల ద్వారా రుణ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల వారికి యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మెప్మా సమగ్ర సమాచారం సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. డ్వాక్రా సంఘాలలో నిర్వహణ పారదర్శకంగా ఉండేలా ఇది దోహదపడుతుందన్నారు. సంఘ సభ్యులు జీవనోపాది మెరుగు పరచుటకు ఆర్పి లు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.

## యాలాల్ మండల్ లోని దౌలాపూర్ గ్రామంలో శ్రీ రక్త మైసమ్మ విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ గౌరవ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : యాలాల్ నవంబర్ 15( జనం రిపోర్టర్): తాండూర్నియోజకవర్గం లోని యాలాల్ మండల్ దౌలాపూర్ గ్రామంలోని శ్రీ రక్త మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమ మహోత్సవంలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అమ్మవారికి హారతి ఇచ్చి గ్రామ ప్రజలందరితో పాటు తాండూర్ నియోజకవర్గం ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో భక్తి శ్రద్ధలతో ఉండాలని అమ్మవారిని కోరారు... ఇట్టి కార్యక్రమం లో యాలాల్ మండల నాయకులు మాజీ సర్పంచ్ వడ్డే రాములు జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి రామస్వామి దేవాలయం చైర్మన్ హన్మంతరావు దేశ్ముఖ్ పి. జైపాల్ రెడ్డి జనార్దన్ రెడ్డి గోపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ వారి సతీమణి సునీత సంపత్ యువ నాయకులు బిర్కెట్ రఘు దుగ్గాపూర్ బోయిని శ్రీనివాస్ భగవాన్ శివానంద్ మడపతి అగ్గనూర్ సంకేత్ దౌలాపూర్ గ్రామ ప్రజలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు....



## మహర్షి వాల్మీకి విగ్రహానికి 25 వేల ఆర్థిక సాయం



నార్పల /నవంబర్ 15(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో కూతలేరు బ్రిడ్జి సమీపంలో వాల్మీకి సోదరులు ఏర్పాటు చేస్తున్న వాల్మీకి మహర్షి విగ్రహ నిర్మాణానికి బొందలవాడ గ్రామానికి చెందిన శివకృష్ణ ట్రస్ట్ అధినేత మెల్లంపూటి శివ కృష్ణ చౌదరి 25 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. పేదల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శివకృష్ణ ట్రస్ట్ అధినేత మెల్లంపూటి శివకృష్ణ చౌదరి వాల్మీకి విగ్రహ నిర్మాణానికి ఆర్థిక చేయూత అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సముద్ర స్నానానికి వచ్చే భక్తులకు అల్పాహారం ఏర్పాటు



రేపల్లె నవంబర్ 15 జనం రిపోర్టర్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నిజాంపట్నం హార్బర్ సముద్ర తీరానికి పుణ్యస్నానాలు కొరకువచ్చే యాత్రికులకు పలు సౌకర్యాలతో పాటు యాత్రికులకు, భక్తులకు అల్పాహారం పొంగలి, పులిహార దు, త్రాగునీటిని ఏర్పాటు చేసిన మైరైన్ బోట్లు యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి రామకృణ ఆదరంలోపంపిణీ కార్యక్రమము ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రతీరానికి వచ్చే యాత్రికులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్వేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు స్థానిక నాయకులకు సూచించారు. ఆయన వెంట టిడిపి నాయకుడు పంతా నీ మురళీధర్ రావు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్ ఎస్సై తిరుపతి రావు, నిజాంపట్నం కార్యదర్శి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు నరసింహమూర్తి నాయుడు, ఇమ్రాన్ ఖాన్, శీలం కోటేశ్వరరావు,

## గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం



నార్పల /నవంబర్ 15(జనం రిపోర్టర్): అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించే గ్రంథాలయ సేవల్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారిని జీవన పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిని మాట్లాడుతూ.. చిరిగిన చొక్కా అయిన తొడుక్కో.. ఓ మంచి పుస్తకాన్ని కొనుక్కో అని మేధావులు పుస్తకం యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం జరిగిందన్నారు. గ్రంథాలయంలో అనేక రకాల పుస్తకాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని జీవన, సీనియర్ పాఠకులు కేవీఎన్ ప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తలారి కుల్లాయప్ప కృషికి గుర్తింపు



నార్పల /నవంబర్ 15(జనం రిపోర్టర్): మండలంలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జ్ తలారి కుల్లాయప్ప బోయ (వాల్మీకి) కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల జిల్లా మైనార్టీ నాయకులు గూగూడు షేక్ జాఫర్ వలి హర్షం వ్యక్తం చేశారు. టిడిపిలో అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తప్పకుండా ఉంటుందని, అందుకు నిదర్శనమే తలారి కుల్లాయప్పకు డైరెక్టర్ పదవిని టిడిపి అధిష్టానం కట్టబెట్టిందన్నారు. వాల్మీకి (బోయ) కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కుల్లాయప్పకు గూగుడు జాఫర్ వలి అభినందనలు తెలిపారు.

## ప్రణాళిక బద్ధంగా పంచాయతీలు అభివృద్ధి చేసుకోవాలి

రేపల్లె నవంబర్ 15 జనం రిపోర్టర్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం 15వ సంఘం ఆర్థిక నిధులను విడుదల చేయడం జరిగిందని ఎంపీడీవో శోభ రాణి తెలియజేశారు .గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని ఆమె సూచించారు గ్రామ అభివృద్ధికి మొదట ఇవ్వవలసిన ప్రాధాన్యత ప్రకారం నిధులు ఖర్చు చేయాలని తెలియజేశారు తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి సచివాలయం సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాలను అమలు పరచాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవంబర్ 15 (జనం రిపోర్టర్): శుక్రవారం ధర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన గౌరవ దినోత్సవ సమరోహం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 100 జిల్లాల గిరిజనులను ఉద్దేశించి మాట్లాడిన సందేశాన్ని దృశ్యమాలిక ద్వారా అధికారులు, గిరిజన ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు మెరుగైన వరుసతుల కల్పనకు దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు.





దేశవ్యాప్తంగా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో మొదటి దశగా ఎంపికైన 31 ఆవాసాలను అభివృద్ధి పర్చే దిశగా అధికారులు ప్రాధాన్యత పరంగా పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి, త్రాగునీరు, వైద్య సౌకర్యంతో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలికల నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్పెషల్ అధికారి ఫణి కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ అధికారులు, వివిధ గ్రామాల గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికలు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పాండురంగ స్వామివారి కళ్యాణ మహోత్సవం



మొగల్తూరు నవంబరు 15 జనం రిపోర్టర్: మండలం లోని కే పి పాలెం శ్రీ పాండురంగ బీచ్ లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారి ఆలయం నందు శుక్రవారం ఆలయ వ్యవస్థాపకులు అందే రంగారావు-నాగవేణి దంపతులు ఆధ్వర్యంలో శ్రీ పాండురంగ స్వామి వారి కళ్యాణం ఆలయ వ్యవస్థాపకులు కుమారులు అందే సత్యనారాయణ, అందే వెంకటరమణ, అందే కాశి విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వకేన పూజ పుణ్యాహవచన పాండురంగ హెూమం పూర్ణహుతి వంటి కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో జరిపారు. కొత్తోట గ్రామానికి చెందిన మురళి కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో సుమారుగా 5 వేల మంది భక్తులకు కళ్యాణ మహోత్సవం ముగింపు సందర్భముగా అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం కార్తీక పౌర్ణమి లో సముద్రుడికి విష్ణు హారతి కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నరసాపురం ఎడిషనల్ డిఎస్పి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు స్వామి స్వామివారిని దర్శించుకుని కళ్యాణాన్ని తిలకించారు. పాండురంగ బీచ్ లో స్వామివారి కల్యాణోత్సవమునకు విచ్చేసే భక్తులకు ఏర్పాటుచేసిన ఉచిత ఆటో సర్వీసులను అధిక సంఖ్యలో భక్తులు సద్వినియోగపరచుకున్నారు.

## జిల్లాలో గ్రూప్ -3 పరీక్షల సంధార్బంగా పటిష్టమైన బందోబస్త్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవంబర్ 15 (జనం రిపోర్టర్): ల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు జిల్లా లో ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలియజేయడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.గ్రూప్-%×××% సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో 31 పరీక్షా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి. 1) వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 14, 2) తాండూరు టౌన్ పరిధిలో 11 పోలీస్ స్టేషన్ 3) పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 05 మరియు 4) చెంగోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 01 ఉన్నాయి.ఈ నేపథ్యంలో 1) వికారాబాద్ పీఎస్, 2) పరిగి, 3) చెంగోముల్, 4) తాండూరు టౌన్ పీఎస్‌లలో పటిష్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీతెలిపినారు. మొత్తం జిల్లాలో 118 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. అందులో 2 సిఐ అదికారులు, 11 మంది ఎస్ఐ అధికారులు, 29 మంది ఏఎస్ఐ/హెచ్‌సి అధికారులు, 76 మంది పోలీస్ కానిస్టేబుల్ అధికారులు ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారు అని ఎస్పీ తెలిపినారు. గ్రూప్-%×××% సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ,నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## ఆర్జీ-1 ఆధ్వర్యంలో ఘనంగా పండిట్ జవహర్ లాల్ జయంతి వేడుకలు.....




రామగుండం /నవంబర్ 15(జనం రిపోర్టర్): ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పండిట్ నెహ్రూకు పిల్లల పట్ల ఉన్న ప్రేమ అసమానమైనదని , అతనికి 'చాచా నెహ్రూ' అనే మనోహరమైన బిరుదును సంపాదించిపెట్టిం దని పిల్లలే దేశానికి నిజమైన బలం మరియు సమాజానికి పునాది అని అతను నమ్మారని . వారి సంక్షేమం పట్ల ఆయనకున్న గాఢమైన ఆప్యాయత మరియు నిబద్ధత కారణంగానే మనం ఈ రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఆయన ఎన్నో సార్లు , నేటి పిల్లలు రేపటి భారతదేశాన్ని తయారు చేస్తారని . వారిని మనం పెంచే విధానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, స్వతంత్ర, సార్వభౌమ భారత నిర్మాణానికి నెహ్రూ చేసిన కృషి చాలా పెద్దదని భిన్నత్వం మధ్య ఏకత్వంపై దృష్టి సారించి ఆధునిక, లౌకిక, ప్రగతిశీల దేశానికి పునాది వేశారని ,శాస్త్రీయ స్వభావం, పారిశ్రామిక అభివృద్ధిపై ఆయన చూపిన ప్రాధాన్యత మన దేశాన్ని ముందుకు నడిపించే ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ ఐ టీ) లు, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐ ఎస్ ఆర్ ఓ ) వంటి సంస్థలకు మార్గం సుగమం చేసిందని, ఆర్జీ-1 ఉపాధ్యక్షులు కే సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి గౌడ్, జిల్లా అధ్యక్షులు దాస్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ మోహన్, కొత్త సత్యనారాయణ రెడ్డి, తాటి రాజయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, బాపు అల్లావుద్దీన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా ఆటో డ్రైవర్ కుమారి ని సన్మానించిన తెలంగాణ ఆటో యూనియన్ జెఎసి.....

రామగుండం /నవంబర్ 15(జనం రిపోర్టర్): పెద్దపెల్లి జిల్లా 8వ. కాలనీకి చెందిన కుమారి అనే మహిళ ఆటో నడుపుకుంటూ, గత కొన్ని సంవత్సరాలుగా తన కుటుంబాన్ని పోషించుకుంటుంది. రాత్రనకా, పగలనకా ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆమె ధైర్యాన్ని చూసి, మెచ్చుకొని తెలంగాణ ఆటో జెఎసి రాష్ట్ర నాయకత్వం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ కుమారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్ కార్యక్రమం వల్ల నేను ఉపాధిని కోల్పోయానని, భార్య పిల్లల్ని పోషించుకోలేని పరిస్థితిలో కూరగాయలు అమ్ముకుంటున్నానని తన బాధను వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాశిపేట రాజయ్య, రామగుండం మున్సిపల్ ఏరియా అధ్యక్షులు అంబాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆరోగ్యంగానే ఉంటేనే దేశాభివృద్ధి

### గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భూపతి రాజు పెండేటి



భీమవరం నవంబర్ 15 జనం రిపోర్టర్ :గ్రామాలలో రైతులు ఆరోగ్యంగా ఉంటేనే దేశంలో జిడిపి పెరుగుతుందని, అందుకే తాను ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఐఎన్ సి అమెరికా సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ భూపతి రాజు పెండేటి వెల్లడించారు. గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భీమవరం మండలంలోని వెంప గ్రామంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రులను, మంచినీటి ఫిల్టర్ కేంద్రాలను చైర్మన్ డాక్టర్ భూపతి రాజు పెండేటి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ డాక్టర్ భూపతి రాజు మాట్లాడుతూ రైతులను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైనా ఉందని అన్నారు. కోవిడ్ సమయంలో ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, అమెరికాలో తెలుగు డాక్టర్లందరి చేత జూమ్ కాల్స్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు వైద్యం చేయించడం జరిగిందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చరిత్ర అమెరికా ప్రజలకు తెలియజేయడానికి ప్రత్యేకంగా అజాధికా అమృతోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలో 75 గ్రామాలను తమ సంస్థ దత్తత తీసుకుని ఆ గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలతో పాటు



విద్య, సురక్షితమైన త్రాగునీటిని అందిస్తున్నామని అన్నారు చైర్మన్ డాక్టర్ భూపతి రాజు. అనంతరం క్షత్రియ సేవా సమితి చైర్మన్ భూపతి రాజు పెండేటిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల భీమరాజు, నాగ వర్మ,కలిదిండి బలరామరాజు, రామచంద్ర రాజు, అల్లూరి కృష్ణంరాజు, కలిదిండి మురళీకృష్ణ రాజు, అప్పలరాజు, శ్రీరామపురం ఫణిరాజు, చంద్ర రాజు, బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి వెండి తొడుగు అందజేత



రేపల్లె నవంబర్ 15 జనం రిపోర్టర్ : కార్తీక మాసం పౌర్ణమిని పురస్కరించుకొని ఇసుకపల్లిలో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామికి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనలు మేరకు వారి సోదరుడు అనగాని శివప్రసాద్ స్వామివారికి వెండి తొడుగులు శుక్రవారం బహూకరించారు. ఇసుకపల్లి అయ్యప్ప స్వామి వారికి వెండితొడుగు సమర్పించి స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప స్వామికి భక్తులు మాలాధారణ చేసి మండలం రోజులు నిష్టగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారిని దర్శించుకోవడం వారికి పుణ్యం లభిస్తుందని తెలియజేశారు ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని ఆయన కోరారు

## నేటి నుండి గుంటూరు- బాపట్ల కు కొత్త బస్సులు ప్రారంభం.



/నవంబర్ 15(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో కు ప్రభుత్వంఈ ఏడాది మూడు కొత్త బస్సులను అందించినట్లు డిపో మేనేజర్ అజిత కుమారి శుక్రవారం మీడియాకు తెలిపారు. మూడు కొత్త బస్సులను శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. శనివారం నుంచి గుంటూరు- బాపట్ల మధ్య ప్రజా రవాణా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. పొన్నూరు డిపోకు మూడు బస్సులు అదనంగా రావటంతో గుంటూరు- బాపట్ల మధ్య ప్రయాణికులకు బస్సు సౌకర్యం సులభవంతంగా ఉంటుందని ఆమె తెలిపారు.

## పులవేన అనిత క్రాంతికుమార్ దంపతుల కుమార్తె కృతినందన జన్మదినం సందర్భంగా, తబితా ఆశ్రమా నిర్మాణానికి 50,000 చెక్ అందజేత.....



రామగుండం /నవంబర్ 15(జనం రిపోర్టర్): గోదావరిఖనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనిత క్రాంతికుమార్ ల చిన్న కూతురు క్రితినందన జన్మదినం సందర్భంగా, రామగుండం తబిత ఆశ్రమంలో ఘనంగా పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం పిల్లలందరికి చలికాలం సందర్భంగా నూతన స్వేటర్లు, వస్త్రాలు అందించి రుచికరమైన బోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనిత క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ... తబితా ఆశ్రమ పిల్లలకు నిరంతరం మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా తబితా ఆశ్రమ నిర్మాణానికి 50వేల రూపాయలు మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని, పిల్లలకు కావలసిన సౌకర్యాలు, వారికి విద్యకు సంబంధించినటువంటి పుస్తకాలు, వారికి అవసరమైనటువంటి వస్తువులు అన్నింటిని కూడా మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భూక్య విమల వీరేందర్ లతో పాటు మాజి ఎమ్మెల్యే కోరుకొంటి చందర్, పెంట రాజేష్, అనిత క్రాంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## భైరవకోనలో ప్రత్యేక పూజలు చేసిన దద్దాల

### రెడ్డి మరియు యాదవుల అన్నదాన సత్రాలలో వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న దద్దాల





(కనిగిరి నవంబర్ 15 జనంరిపోర్టర్ ): సియస్ పురం మండలంలో వెలిసిన ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన భైరవకోనలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ త్రిముఖ దుర్గాంబ అమ్మవారు మరియు కాలభైరవేశ్వరస్వామి, సంగమేశ్వరస్వాములను కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కార్యకర్తలు, నాయకులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.ఆయనకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదలు అందజేశారు. తదనంతరం కార్తీకమాసం సందర్భంగా రెడ్డి మరియు యాదవులు వారి అన్నదాన సత్రాలలో ఏర్పాటు చేసిన వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పామూరు మండలం నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి,కనిగిరి జడ్పీటీసీ కస్తూరి రెడ్డి, సియస్ పురం మండలం వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,దుగ్గిరెడ్డి జయరెడ్డి,పాలకొల్లు మల్లికార్జున రెడ్డి,ముత్యాల నారాయణ రెడ్డి,గడ్డం రంగారెడ్డి,ఎంపీటీసీ ముడుమాల నారాయణరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి,సిద్దు వెంకటరెడ్డి, సిద్దు రమణారెడ్డి, మునగల నారాయణ రెడ్డి,జాల్లపాలెం సర్పంచ్ కృష్ణారెడ్డి,నారాయణ రెడ్డి, పామూరు మండలం బూతు కన్వీనర్ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి,బత్తుల కోటి,అద్దంకి రమణయ్య, చెవుల మధు, ధనంకుల నాగభూషణం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చింతూరు చట్టి జంక్షన్ నందు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్, శ్రీ అపూర్వ భరత్, ఐఏఎస్



ఎటపాక నవంబర్ 15జనం రిపోర్టర్: శ్రమదానం కార్యక్రమంలో భాగంగా అపూర్వ భరత్,ఐఏఎస్, సబ్ కలెక్టర్ %ద% ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ చింతూరు , చట్టీ జంక్షన్ నందు పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం శ్రమదానం కార్యక్రమం లో అధికారులు అందరూ పాల్గొని ప్రజలను కూడా పాల్గొనే విధంగా చూడాలి అని చెప్పియున్నారు . అనంతరం చట్టిగ్రామం నందు షాపు యజమానులతో షాపుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం మన అందరి బాధ్యత అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంపన పల్లి మోహన్ గారు , చింతూరు, ఇఓ పిఆర్ - ఆర్ డి బుచ్చిబాబు ఏ ఈడబ్ల్యూఎస్, ఏ పీ ఓ ఎం జిన్ ఆర్ జి ఎస్, చింతూరు ప్రసాద్ , పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది మరియు వైద్య సిబ్బంది చింతూరు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనటం జరిగినది.



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 16 - నవంబర్ - 2024



## గ్రూప్ 4 జాబ్ కి ఎంపికైన బొడిగె వెంకటేష్

చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 15: చొప్పదండి పట్టణానికి చెందిన బొడిగె వెంకటేష్ గురువారం ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో 176 మార్కులు సాధించి సిద్దిపేట జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. వెంకటేష్ గ్రూప్ 4 తో పాటు గ్రూప్ 1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ కి సెలెక్ట్ అయ్యాడు. సాయంత్రం ట్యూషన్లు చెప్తూ, అప్పుడప్పుడు వ్యవసాయ పనులు చేస్తున్న తల్లిదండ్రులు బొడిగె లచ్చయ్య , మల్లవ్వలకు వ్యవసాయంలో సహాయం చేస్తూ, రోజు 8 నుంచి 10 గంటల పాటు సరైన ప్రణాళికతో చదివి ఉద్యోగం సాధించానని వెంకటేష్ తెలిపాడు. త్వరలో జరగబోయే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుని పాత్రలో చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్అపూర్వ భరత్, ఐఏఎస్



ఎటపాక నవంబర్ 15జనం రిపోర్టర్: అపూర్వ భరత్, ఐఏఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చింతూరు కేజీబీవీ చింతూరు స్కూల్ మరియు కాలేజ్ నందు మొదటగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ప్రతి ఆశ్రమ స్కూల్స్ నందు విద్యార్థులచే మొక్కలు నాటే విధంగా ఏర్పాట్లు చేయటం జరుగుతుంది అని చెప్పియున్నారు. తర్వాత అదే క్యాంపస్ లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో ముచ్చటించి వాళ్లకు అందుతున్న సదుపాయాలు గురించి మరియు స్పోర్ట్స్ మీద ఆసక్తి ఉన్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్లో ఏమీ అవ్వాలి అనుకుంటున్నారో వారి యొక్క గోల్స్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. తర్వాత స్వయంగా విద్యార్థులకు ప్రాజెక్ట్ ఆఫీసర్ సివిక్స్ పాఠాలు బోధించారు మరియు విద్యార్థులు ఇంగ్లీష్ అర్థం చేసుకునే సామర్థ్యం ను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమారి ,జి సి డి వోఏ ఎస్ ఆర్ జిల్లా, రమ దేవి ప్రిన్సిపాల్, కేజీబీవీ చింతూరు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవైషాత్తు చేయిని కోల్పోయిన రైతు



రామడుగు, జనం రిపోర్టర్, నవంబర్ 15: రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన దేగ మల్లేశం 42 అనే వ్యక్తికి శుక్రవారం ప్రమాదవశాత్తు తన సొంత ట్రాక్టర్ దేశాయిపేట గ్రామంలో ఓ రైతుకు గడ్డి కట్టలు చుట్టుతున్నాడు.. ఈ క్రమంలో గడ్డి కట్టలు చుట్టే దారం అయిపోవడంతో తిరిగి దారం ఎక్కించే క్రమంలో ప్రమాదవశాత్తు వేసుకున్న షర్టు మిషన్ లోకి లాగడంతో కుడి చేయి పూర్తిగా తునా తునకలైంది.. దీంతో వెంటనే కుటుంబ సభ్యులుస్థానికులు గ్రామస్తులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు..

## శివకోటి కి ఘన సన్మానం



### భారత సేవారత్న, నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు సత్కరించిన సోమలరాజు ఫౌండేషన్

నందలూరు, నవంబర్ 15, జనం రిపోర్టర్: భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని నవంబర్ 14 వ తేదీన " బాలల దినోత్సవం " సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి లో గత ఎన్నో సంవత్సరాలుగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా రాయచోటి పి సి ఆర్ గ్రాండ్ నందు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా, డిజేబుల్డ్ క్రికెట్లో 20 ఏళ్ల పాటు అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయిలో భారత జట్టుకు మరియు ఆంధ్ర రాష్ట్రానికి సేవలందించినందుకు గాను నందలూరు కు చెందిన అలుసూరు శివకోటి నీ శాలువతో సత్కరించి, భారత సేవా రత్న, నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శివకోటి మాట్లాడుతూ, తనను ఆదరించిన కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, అలాగే ఈ అవార్డు రావడానికి కృషి చేసిన నందలూరు మండల పురః ప్రజలందరికీ,మండల పాత్రికేయ విలేకరులకు మరియు




నా యొక్క ప్రతిభను గుర్తించి సత్కరించి సన్మానించిన సోమల రాజు ఫౌండేషన్ సభ్యులకు అలాగే ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియచేస్తునన్నారు. అలాగే ఘన సత్కారం అందుకున్న శివకోటి కి సి ఏ వై డి, నందలూరు క్రికెట్ సబ్ సెంటర్ కోచ్ లు, క్రీడాకారులు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా మూది నారాయణస్వామి.



ఏలేశ్వరం: నవంబర్ 15, జనం రిపోర్టర్: రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా ఏలేశ్వరం నగరానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మూది నారాయణస్వామిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ తనకు తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు రుణపడి ఉంటానని,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.కష్టపడి పని చేసే కార్యకర్తలకి,నాయకులకి తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు, సత్కారం లభిస్తుందని ఈ పదవిని ఇవ్వడం ద్వారా బహిర్గతం అయిందని,తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన డైరెక్టర్ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు.

## శివాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు దేదీప్యమానంగా కార్తీక దీపాలు



నార్పల/నవంబర్ 15(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని శివాలయం భక్తాదులతో కిక్కిరిసిపోయింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళా భక్తులు విశేషంగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీపాలను వెలిగించి దీపార్చన చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు చేసిన వారికి అధిక పుణ్యఫలం లభిస్తుందని భక్తాదుల నమ్మకం మేరకు పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు వెలిగించిన దీపాలతో శివాలయం ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఆలయ లోని నవగ్రహార్చన, నాగుల కట్టకు పూజలు నిర్వహించారు. అధికంగా భక్తాదులు రావడంతో శివాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## కార్మిక సమస్యల పై ఈ నెల 28 న స్ట్రక్చర్ సమావేశం లో యాజమాన్యం తో చర్చిస్తాం....

### గుర్తింపు సంఘం బలంగా ఉంటే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయి.....

### గోదావరిఖని లో జరిగిన ప్రెస్ మీట్ లో ఏఐటీయుసి నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్ లు.....




**రామగుండం /నవంబర్ 15(జనం రిపోర్టర్):** సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం ఈ నెల 28 న కొత్తగూడెం లో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసిందని, అందులో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి లో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల సమస్యల పై చర్చించి అగ్రిమెంట్లు చేసుకొనే పద్ధతిలో జరగాల్సిన స్ట్రక్చర్, చైర్మన్ లెవెల్, డైరెక్టర్ లెవెల్ సమావేశాలు జరగక కార్మికుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి గెలిచిన తరువాత యాజమాన్యం సెప్టెంబర్ 9 న గుర్తింపు పత్రం ఇచ్చిన వెంటనే కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు జరిగె స్ట్రక్చర్, చైర్మన్ లెవెల్, డైరెక్టర్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని, యాజమాన్యం కు ఏఐటియుసి లేఖ రాయడం జరిగిందని వారు తెలిపారు, దీని పై యాజమాన్యం ఈ నెల 28 న స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో కార్మికుల సమస్యలు ముఖ్యంగా సింగరేణి లో వివిధ కారణాల వల్ల డిస్మిస్ ఐన వారందరికీ తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్లు ఉన్న కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని, మైనింగ్, ట్రేడ్స్ మెన్, ఈ.పి.ఆపరేటర్లకు మెడికల్ అన్ పిట్ ఐతే సుటబుల్ జాబ్ ఇవ్వాలని, అలవెన్సులు పెంచాలని, ఇన్సెంటివ్ ఇవ్వాలని తదతర సమస్యలను పరిష్కరించేందుకు, యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తామని వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి కార్మికుల అంగీకారం తో మెంబర్ షిప్ చేసి యాజమాన్యం తో రికవరి చేయించితె కొన్ని కార్మిక సంఘాలు అవగాహన లేకుండా విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేశారని, ఏఐటియుసి ని బద్నాం చేసేందుకు, బలహీన పరచటానికి మెంబర్ షిప్ రికవరీ విషయం లో కార్మికుల్లో అలజడి సృష్టించారని, దీని పై యాజమాన్యం తమ అభిప్రాయాన్ని తెలపాలని నోటీసు బోర్డు లో పేర్కొన్నారని, కానీ ఎవరూ కూడా కార్మికులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని, కార్మికుల అంగీకారం తో మెంబర్ షిప్ చేయడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా సింగరేణి పరిస్థితి కాంగ్రెస్ పాలనలో పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టు ఐందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి లు తమ పైరవీలతో అభివృద్ధి పనుల పేరుతో సింగరేణి సొమ్ము ను లూటీ చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం నుంచి ఫండ్స్ తెప్పించుకొని అభివృద్ధి పనులు చేయాలని, సింగరేణి తో వారికి ఏంపని అని వారు ప్రశ్నించారు. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ కాదని, ప్రభుత్వ రంగ సంస్థ అని, ఇందులో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం చర్చలు జరిపేందుకు ట్రేడ్ యూనియన్ లకు మాత్రమే హక్కు ఉంటుందని వారు పేర్కొన్నారు. సింగరేణి ని గత ప్రభుత్వం లూటీ చేసిందని, అవినీతి ఆరోపణలు వచ్చాయని, మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను అవలంబిస్తూ, ప్రభుత్వ పథకాల కోసం సింగరేణి సొమ్ము ను వాడుకుంటున్నారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి 33 వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు, లేకుంటే భవిష్యత్తు లో సింగరేణి మనుగడ కొనసాగడం కష్టమని వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి చేసిన పోరాటాల ద్వారా అనేక అగ్రిమెంట్ లు చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. గత గుర్తింపు సంఘం ఎలాంటి పోరాటం చేయలేదని, ముఖ్యమంత్రి పై ఆధారపడితే సమస్యలు పరిష్కారం కావని, పోరాటాలు చేయడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకు ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు , ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మద్దెల దినెష్, ఏఐటియుసి నాయకులు చిప్ప నర్సయ్య, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, గొడిశెల నరేశ్, బుర్ర భాస్కర్, దాసరి శ్రీనివాస్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆకుల సురేష్, గాండ్ల కుమార్, ఎం.దేవేందర్ రెడ్డి, తోట చెంద్రయ్య, మిట్టపల్లి మొగిళి, మోరె సమ్మయ్య, బూడిద మల్లేశ్,కీర్తి శేఖర్, గోసుకుల శ్రీనివాస్, ఆశాడపు తిరుపతి, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని అన్ని యూనియన్లు ముందడుగు వేశాయి...

### ఈనెల 20వ తేదీన రామగుండం చౌరస్తాలో మారుపేర్ల బాధితుల ఐక్య సమావేశం, బాధితులంతా ముందడుగు వేయాలి....



**రామగుండం /నవంబర్ 15(జనం రిపోర్టర్):** ఈనెల 28న .సింగరేణిలో స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం ఉన్నందు కారణంగా ఎన్నో సంవత్సరం నుండి ఇబ్బంది పడుతున్న మారుపేరుల సమస్య పైన బాధితులు అందరూ కూడా ఏకమై ఉండాలని, ఈనెల 20న. రామగుండం, శ్రీరాంపూర్, మంచిర్యాల ప్రాంతం అంతట నుండి మారుపేర్ల సమస్య పైన ఇబ్బంది పడుతున్న బాధితుల అందరు కూడా రామగుండం చౌరస్తాలో సమావేశానికి హాజరు కావాలి.. ఇటీ లిస్టులో కేవలం 72 మంది పేర్లు మాత్రమే ఉన్నాయి ఇంకా రామగుండం పరిసరాల ప్రాంతం నుండి మారు పేర్ల ఇబ్బంది పడుతున్న బాధితులు వారి పేర్లు నమోదు చేసుకోవాలి. ఈ సమావేశానికి ముఖ్యులు లక్క శ్రావణ్, పున్నం వెంకటేష్, వెంకట్, సందీప్, సత్యం, తిరుమల శ్రీనివాస్, హరీష్ యాదవ్, శ్రావణ్, మాచర్ల నవీన్, బాలు గౌడ్, రంజిత్, సంతోష్, ఎడ్లపల్లి ఆదినారాయణ, అంబటి రాజశేఖర్, కార్తీక్ మరియు చాలామంది మారుపేర్ల బాధితులు పాల్గొంటున్నారు.

## ట్రాఫిక్ వలయంలో పొన్నూరు...





పొన్నూరు నవంబర్ 15. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం రోజురోజుకు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంటుంది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు నిత్యం ప్రధాన రహదారు లు అంబేద్కర్ సెంటర్, రేపల్లె బస్టాండ్, గుంటూరు బస్టాండ్ వద్ద ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారు. పొన్నూరు అంబేద్కర్ సెంటర్ కూడలి వద్ద ఆటోలు, నెట్టుడు బండ్లు పెట్టటం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురువుతున్నారు. సాయంత్రం వేళల్లో వివిధ పనులను ముగించుకొని గమ్యానికి చేరుకునే వారు రోజు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. బొద్దున ఇంత ట్రాఫిక్ జామ్ జరుగుతున్న పోలీసులు కన్నెత్తి కూడా చూడటం పోవటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు పొన్నూరులో పోలీసులు ఉన్నారా ! అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎస్ పి పి రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అయి గంటల తరబడి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేళల్లో పొన్నూరు పట్టణ ప్రాంతంలో పహారా నిర్వహించవలసిన పోలీసులు దరిదాపులు కూడా రావటం లేదని విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. ఇప్పటికైనా పట్టణ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కట్టడి చేయాలని పట్టణ పుర ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

## మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

### జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాందారి భోజరాజు



**/నవంబర్ 15(జనం రిపోర్టర్):** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాల సింహగర్జనను జయప్రదం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు మాందారి భోజరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూర్, అమరచింత మున్సిపాలిటీ కేంద్రాలలో మాలల సింహగర్జన పోస్టర్లను ఉమ్మడి మండలాల నాయకులతో కలిసి ఆయన ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాల ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు ,డాక్టర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి సింహ గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరచింత మండల జేఏసీ నూతన



కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా విధ విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా వి వెంకట రాములు, ప్రధాన కార్యదర్శిగా అల్లనూరు రామస్వామి, గౌరవ సలహాలు రామ్మూర్తి రాములు, కోశాధికారి వీద భార్గవ్, కార్యదర్శులుగా పి శేఖర్, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ యాదగిరి శ్యాం ఆత్మకూర్ నాయకులు ఏ రఘు శంకర్ నాగరాజు ఆనంద్ కురుమూర్తి రవీందర్ సంజయ్ వినయ్ తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



నందలూరు, నవంబర్ 15, జనం రిపోర్టర్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా మహిళలు తెల్లవారుజామునే లేచి శివాలయాలకు వెళ్లి భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. నందలూరు లోని ఉల్లంఘేశ్వర స్వామి ఆలయం, పొత్తపి, టంగుటూరు,లేబాక, చింతకాయలపల్లె, నారాయణ రాజుపేట. పాటూరు శివాలయాలు, శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం, అరవ పల్లెలోని ముత్తు మారమ్మ ఆలయం తో పాటు ఇతర ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాలలో భక్తులకు పెద్ద ఎత్తున మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## మండలంలో అభివృద్ధి పనులను గుర్తించి, పూర్తి చేయాలి -ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి



నందలూరు, నవంబర్ 15, జనం రిపోర్టర్: మండలంలో అభివృద్ధి పనులను గుర్తించాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల సచివాలయాల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారులు తమ విధులను ఏ విధంగా నిర్వహించాలి, క్వాలిటీ చెక్ ఏ విధంగా చేయాలి వర్క్ ఆర్డర్ శాంక్షన్ ఏ విధంగా చేయాలి అనే దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ఎన్ ఆర్ జి ఎస్ వర్క్స్ మరియ రాజ్యసభ ఎంపీ ల్యాడ్స్ పనులలో నాణ్యత పర్యవేక్షణ మరియు అభివృద్ధి ఎక్కడ అవసరము అనేది గుర్తించి మండల ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుని వచ్చి మండల అభివృద్ధి నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, విధి నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ ,పంచాయతీరాజ్ ఏఈ గంగులయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, సచివాలయం ఇంజనీరింగ్ సిబ్బంది,మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, ఎంపీటీసీ 2 సోమిశెట్టి సునీత, సోమిశెట్టి ప్రభాకర్, ఎస్సీ మానిటరింగ్ సెల్ సభ్యులు పెనుబాల నాగసుబ్బయ్య, మన్సూర్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందించాలి

### నియోజకవర్గ సమస్యలపై గళం వినిపించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



**ఏలేశ్వరం/నవంబర్ 15(జనం రిపోర్టర్):** అసెంబ్లీ సమావేశాల రెండవ రోజు కూడా నియోజకవర్గ సమస్యలపై ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తన గళం వినిపించారు.ముఖ్యంగా గిరిజన గ్రామాల ప్రజల సమస్యలపై ఆమె మాట్లాడారు. గిరిజన గ్రామాలకు రోడ్లకు నిధులను మంజూరు చేసినా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతి మంజూరు కానందున రోడ్ల నిర్మాణం ఆగిపోతుందని,అటవీ శాఖ మంత్రి చొరవ తీసుకుని అనుమతి త్వరితగతన ఇప్పించి రోడ్ల నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని,గిరిజనులకు మెరుగైన విద్య,వైద్యము అందించాలని, గిరిజన గ్రామాలన్నింటినీ ఐటీడీఏ పరిధిలో ఉంచాలని కోరుతున్నానని ఆమె అన్నారు.నియోజకవర్గంలో ఏలేశ్వరం- జడ్డంగి అన్నవరం గ్రామాల మధ్య ఉన్న రహదారి పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలోని కూడా ఈ రహదారిని పట్టించుకున్న పాపాన పోలేదని దాదాపుగా 53 గిరిజన గ్రామాలకు ప్రయాణం చేయాలంటే ఈ రహదారి పైనే వెళ్లాలని,పెద్ద పెద్ద గుంతలతో ఉన్న ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి గాయాల పాలవడం,ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటన కూడా జరిగాయని ఆమె అన్నారు. అలాగే వివిధ గ్రామాల్లోని రోడ్ల పరిస్థితులపై కూడా ఆమె వివరించారు.

## లగచర్ల రైతులు తమ భూములు ఇవ్వమంటున్నా భయపెడుతున్నారు



**హైదరాబాద్, :** లగచర్ల రైతులు తమ భూములు ఇవ్వమంటున్నా భయపెడుతున్నారు అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. అనేక సంవత్సరాలుగా అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తున్నారు.. లగచర్ల ప్రజలపై దాడులు చేశారు.. యుద్ధ భూమిగా రేవంత్ రెడ్డి చేశారు అని భారతీయ జనతా పార్టీ ఎంపీ ఆరోపించారు. ఇక మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అక్కడికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.. కానీ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడిని మాత్రం 50 వాహనాల కాన్వాయ్ తో పంపించారు అని ఈటెల రాజేందర్ చెప్పుకొచ్చారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడిని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బయటకు వచ్చి లోపలికి తీసుకెళ్లారు.. కానీ, బీజేపీ ఎంపీ డీకే అరుణకు కనీస మర్యాద కూడా ఇవ్వలేదు అని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆరోపించారు. అలాగే, ముచ్చర్లలో 14 వేల ఎకరాల భూమిని బలవంతంగా సేకరించారు.. ఆ భూముల్ని ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ గా మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది అని తెలిపారు. రేవంత్ రెడ్డి కళ్ళు నెత్తికెక్కాయని ఈటెల రాజేందర్ మండిపడ్డారు. ం

## ఇండిగో విమానానికి బాంబ్ బెదిరింపు.. ఎమర్జెన్సీ ల్యాండింగ్..




**న్యూఢిల్లీ,:** విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు ఎదురవుతూనే ఉన్నాయి. గత నెల కాలంగా దేశంలోని పలు ఎయిర్ లైన్ సంస్థలకు బెదిరింపులు వస్తూనే ఉన్నాయి. తాజాగా నాగ్‌పూర్ నుంచి కోల్‌కతా వెళ్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఒక ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. 187 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో ఉన్న విమానం బెదిరింపు నేపథ్యంలో ఉదయం 9 గంటల తర్వాత స్వామి వివేకానంద విమానాశ్రయంలో దిగిందని రాయ్‌పూర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంతోష్ సింగ్ తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. విమానంలో బాంబు ఉందని ఒక ప్రయాణికుడు సిబ్బందికి చెప్పాడు. ఈ సమాచారాన్ని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి అందించడంతో విమానాన్ని రాయ్‌పూర్ మళ్లించారు. ల్యాండింగ్ అయిన వెంటనే, భద్రతా తనిఖీలు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్ విమానాశ్రయానికి చేరుకుని ప్రయాణికులను దింపి, విమానం, ప్రయాణికులు లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. విమానం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కోల్‌కతా బయలుదేరింది. అక్టోబర్ 24న కోల్‌కతా నుండి బిలాస్‌పూర్ (ఛత్తీస్‌గఢ్) వెళ్లే అలయన్స్ ఎయిర్ విమానానికి కూడా ఇదే విధమైన బెదిరింపు వచ్చింది, ఆ తర్వాత ఆ విమానాన్ని బిలాస్‌పూర్ విమానాశ్రయంలో తనిఖీ చేసినప్పటికీ అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదు.

## ఎన్డీఏ పాలనతో మహారాష్ట్ర నుంచి 5లక్షల ఉద్యోగాలు తరలిపోయాయి



**న్యూఢిల్లీ,:** రాజ్యాంగాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా నందుర్‌బార్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. రాష్ట్రంలో రెండు సిద్ధాంతాల మధ్య పోటీ జరుగుతోందని తెలిపారు. తాను ర్యాలీల్లో ఎరుపు రంగు పుస్తకం ప్రదర్శించడంపై బీజేపీకి అభ్యంతరపడుతుందని విమర్శించారు. కాంగ్రెస్‌కు రంగుతో సంబంధం లేకుండా రాజ్యాంగాన్ని కాపాడానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడడానికి అవసరమైతే ప్రాణాలు వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని తాను చదవలేదని మోడీ భావిస్తుంటారని రాహుల్ ఎద్దేవా చేశారు. దేశాన్ని రాజ్యాంగం ప్రకారం నడపాలని కాంగ్రెస్, ఇండియా కూటమి భావిస్తుందని చెప్పారు. తన చేతిలో రాజ్యాంగం పుస్తకం ఉంటుందని ప్రధాన మోడీ విమర్శిస్తారన్నారు. ఎందుకుంటే మోడీ ఎప్పుడూ రాజ్యాంగం చదవలేదు కాబట్టే విమర్శిస్తుంటారని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో కుల గణన నిర్వహిస్తామని చెప్పారు. కుల గణన నిర్వహించి 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పేర్కొన్నారు. వివిధ పెద్ద ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు తరలించడంతో మహారాష్ట్ర నుంచి ఐదు లక్షల ఉద్యోగాలు తరలిపోయాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు మాత్రం మూడు రోజుల తర్వాత నవంబర్ 23న విడుదల కానున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఎన్డీఏ కూటమి నేతలు, ఇండియా కూటమి నేతలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు.

## ప్రధాని నరేంద్రమోడీకి డొమినికా అత్యున్నత పురస్కారం..



**న్యూఢిల్లీ,:** కోవిడ్-19 మహమ్మారి సమయంలో తమకు చేసిన సహాయానికి కరేబియన్ దేశం డొమినికా ప్రధాని నరేంద్రమోడీకి అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసినందుకు గుర్తింపుగా కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తన అత్యున్నత జాతీయ అవార్డు "డొమినికా అవార్డ్ ఆఫ్ హానర్"ని ప్రధానం చేసింది. నవంబర్ 19 నుండి 21 వరకు గయానాలోని జార్జ్‌టౌన్‌లో జరగనున్న ఇండియా-కారికామ్ సమ్మిట్ సందర్భంగా కామన్‌వెల్త్ అధ్యక్షురాలు సిల్వానీ బర్టన్ ఈ అవార్డును ప్రదానం చేస్తారని డొమినికన్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. "ఫిబ్రవరి 2021లో, ప్రధానమంత్రి మోడీ డొమినికాకు 70,000 డోసుల ఆస్ట్రాజెనెకా కోవిడ్-19 వ్యాక్సిన్‌ను సరఫరా చేసారు - ఇది డొమినికా తన కరేబియన్ పొరుగువారికి మద్దతునిచ్చేందుకు వీలు కల్పించింది" అని ప్రకటన పేర్కొంది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో హెల్త్ కేర్, ఎడ్యుకేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డొమినికాకు భారత్ చాలా మద్దతు అందిస్తోంది. మోడీ చేసిన ఈ కృషికి ఈ అవార్డును ఇస్తోంది. డొమినికా ప్రాంతానికి ప్రధాని మోడీ సంఘీభావం తెలిపినందుకు ఈ అవార్డుని తమ దేశం థాంక్స్ తెలియజేస్తోందని డొమినికా ప్రధాని రూజ్ వెల్ట్ స్కెరిట్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డు ప్రతిపాదనను అంగీకరిస్తూ, వాతావరణ మార్పు మరియు భౌగోళిక రాజకీయ సంఘర్షణల వంటి సవాళ్లను పరిష్కరించడంలో ప్రపంచ సహకారం యొక్క ప్రాముఖ్యతను ప్రధాని మోదీ హైలైట్ చేశారు మరియు ఈ సమస్యలను పరిష్కరించడంలో డొమినికా మరియు కరేబియన్‌లతో కలిసి పనిచేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ధృవీకరించారు. భారత్-కారికోమ్ సమ్మిట్‌కి ప్రెసిడెంట్ బర్టన్ , ప్రధాని స్కెరిట్ హాజరవుతారు. ఈ సమావేశంలో భారత్, కరేబియన్ కమ్యూనిటీ(కారికోమ్) సభ్యదేశాల మధ్య సహకారం, ప్రాధాన్యతలు, అవకాశాల గురించి చర్చిస్తారు.

# నేటి బాల్యమే..రేపటి భారతం



నెహ్రూ, అభివృద్ధి చెందిన భారత్‌గా మనం ఎదగాలని బాలలను, యువకులను కుల, మతాలకతీతంగా అందరికీ సమాన విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు కల్పించేలా ఎంతో కృషి చేశారు. "నేటి బాలలే రేపటి పౌరులు" అంటూ చాచా నెహ్రూగా మన త్రివర్ణ పతాకం సాక్షిగా నేటికీ స్ఫూర్తినిస్తూనే వున్నారు. ఐఐటీ, ఎయిమ్స్, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక సంస్థల స్థాపనలో, విఖ్యాత భారతీయ శాస్త్రవేత్తలు సి వి రామన్, విక్రమ్ సారాభాయ్, హెూమీ జహంగీర్ బాబా వంటి ప్రముఖులతో కలిసి శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనం అగ్రరాజ్యాలకు దీటుగా వుండాలనే సంకల్పంతో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలను తీసుకొని దేశాన్ని ముందుకు నడిపారు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యకు పునాది వేశారు. నెహ్రూది సుసంపన్న కుటుంబం, ఉన్నత విద్యాభ్యాసం నేపథ్యం వున్నప్పటికీ, స్వాతంత్ర్య సమరంలో జైలు జీవితాన్ని ఆనందంగా గడుపుతూ, "మహర్షి వంటి వాడైన మా ప్రియతమ నాయకుడు గాంధీజీకి శిక్ష విధించిన తర్వాత జైలు మాకు స్వర్గమైంది. పవిత్రమైన యాత్రాస్థలమైంది" అంటూ తన జీవితాన్ని మన దేశం కోసమే త్యాగం చేసిన విశ్వ శాంతి కాముకుడు, జవహర్ లాల్ నెహ్రూ.

### విద్య అంతరిక్షపు తార అయిందా?

నిజాయితీగా మాట్లాడుకుంటే ఎన్నో రాజకీయ పార్టీలు, నాయకులు 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూనే వున్నా పేదరికపు చావులు, బాలకార్మిక వ్యవస్థలు ఇంకా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో అందరికీ సమాన విద్యావకాశాలు అందడం లేదు. చాలా వరకు సామాన్య ప్రజలు మొదలుకొని రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు సైతం ప్రభుత్వ రంగంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి చూపి స్తున్న ఆసక్తిని తమ పిల్లలను ప్రభుత్వ బడులు, కళాశాలల్లో చేర్పించడంలో కనపడటం లేదు. దీనిపై మేధావులు, విద్యావేత్తలు, సామాన్య ప్రజలు దేశ స్థాయిలో చర్చలు జరిపి లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరం వుంది. విద్యలో పెరుగుతున్న అంతరాలను తగ్గించి, మార్పులను స్వాగతించాల్సిన సమయం ఆసన్నమైంది. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కొన్ని కోట్ల మంది పిల్లలకు అవకాశాలే లేక ఐఐటి, మెడిసిన్, ఐఏఎస్ వంటివి అందని అంతరిక్షపు తారలయ్యాయి. అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, పరిశోధనలు మనదేశంలో పెద్దగా కనిపించడం లేదని ఎన్నో రీసెర్చ్ సంస్థల గణాంకాలే చెబుతున్నాయి. నెహ్రూ కలలు గన్న భవిష్యత్ భారతపు బాల్యం సమస్యల వలయంలోనే కొట్టుమిట్టాడుతుందనే చెప్పవచ్చు.

### దేశ భవిష్యత్తు పార్లమెంట్‌లో కాదు...

నెహ్రూ మొదటి ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం పాటు కొనసాగటంతో పాటు, వారి కుటుంబ వారసత్వం కూడా దేశాన్ని పాలించడంలో నేడు ఎన్నో విభిన్న అభిప్రాయాలు మనదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్నప్పటికీ ప్రజా స్వామ్య లౌకిక భారతంలో భవిష్యత్తు తరాలకు గుణాత్మక విద్య, ఉన్నత స్థాయి వైద్యం, బ్రతకడానికి భద్రత అందించాల్సిన బాధ్యత నేటితరపు రాజకీయ నాయకులు, పార్టీలపై వుంది. ముఖ్యంగా బాలలు, యువతకు గ్లోబలైజేషన్ ప్రపంచంలో ఆధ్యాత్మిక నైతిక విలువలను వెలికితీసే విద్యను అందిస్తూ మానవత్వపు మంత్రంతో సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా దూసుకెళ్లేలా చూడాలి. కర్బన ఉద్గారాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రకృతి తల్లడిల్లుతున్న ఈ గ్లోబల్ వార్మింగ్‌లో అడవులను నరకడం ఆపి, చెట్లను పెంచుతూ కాలుష్య రహిత సమాజంలో నేటి బాలలు కీలకం కావాలి. బస్టాండ్‌ల్లో, పరిశ్రమల్లో, హెూటళ్లలో, యుద్ధాలలో తదితర ప్రాంతాల్లో "బాల్యం" బందీగా మారకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా తమ ఆశలు, ఆశయాల పేరిట, పరువు పేరిట బరువును మోపి సంప్రదాయాల పేరిట పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా జాగ్రత్త వహించాలి. పావన నవజీవన బృందావన నిర్మాతలు- రాబోవు యుగానికి దూతలు అన్న మహాకవి శ్రీశ్రీ మాటలు, ఈ దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు పాఠశాలల్లోనే నిర్మించబడుతుందనే దార్శనికతను ప్రదర్శించిన గాంధీజీ, అంబేద్కర్ ఆలోచనలు నిజం కావాలి. నెహ్రూ శాంతి సౌధం నేటి యుద్ధం ప్రపంచానికి పాఠం కావాలి..!

# సంపదలోనూ... బీసీలది వెనకబాటేనా!



భారతదేశంలో వెనుకబడిన కులాలు పేదరికంలో ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో పేదరికం చాలా తీవ్రంగా ఉంది. అనాదిగా వెనుకబడిన కులాలకు చెందిన ప్రజలకు స్థిరమైన జీవనాధారాలు లేకపోవడం, భూస్వామ్య వ్యవస్థ, వ్యవసాయ కార్మికులుగా పనిచేయడం, చిన్న చిన్న పనులు చేసుకుని రోజువారీ జీవితాలు గడపడం వంటివి మాత్రమే ఉపాధిగా ఉంటూ వస్తోంది. మొదటి నుంచి కూడా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా రాజకీయ పరంగా ఎదిగిన ఉన్నత వర్గాల వ్యక్తులకూ, అణగారిన వర్గాలకూ మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను రూపమాపడమే లక్ష్యంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగ రూపకల్పన చేయటం జరిగింది. కానీ రాజ్యాంగ రూపకల్పనతో సామాజిక అసమానతలు కొద్దిగా తగ్గినా.. ఆర్థిక ఆసమానత్వం మాత్రం అలానే ఉంది. మొత్తం సంపదలో కులాలవారీగా పరిశీలిస్తే.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 88.4 శాతం సంపద ఉన్నత కులాల దగ్గర ఉన్నట్టు కొన్ని సామాజిక ఆర్థిక సంస్థలు చేస్తున్న ప్రాథమిక నివేదికలు తెలుపుతున్నాయి. బీసీల దగ్గర కేవలం 9శాతం సంపద మాత్రమే ఉండటం బాధాకరం. ఇప్పటికే అన్ని రంగాల్లో వెనుకబడుతున్న బీసీలు సంపద విష యంలో కూడా మరింత వెనుకబడి ఉన్నారు. అందుకే తమకు సరియైన న్యాయం జరగాలంటే జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని, రాజ్యాధికార దిశగా అడుగులు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు.

### భారీగా బిలియనీర్ల సంపద...

మన దేశం ఆకలి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆరోగ్య వైపరీత్యాలు వంటి బహుళ సంక్షోభాలతో బాధపడుతుండగా, దేశంలోని బిలియనీర్లు మాత్రం ఆర్థికంగా సామాజికంగా బాగా అభివృద్ధి చెందుతున్నారు. భారతీయుల అసమానతలపై 2023 ఆక్స్‌ఫామ్ నివేదికను పరిశీలిస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలిగించక మానదు. భారతదేశ జాతీయ సంపదలో 1 శాతం మంది జనాభా వద్దనే 42.5 శాతం సంపద కలిగి ఉండటం ఆశ్చర్యకరం. ప్రపంచంలోనే అత్యధికంగా 228.9 మిలియన్ల పేదలు మన దేశంలోనే ఉండటం కూడా అవమానకరం. దేశంలో కరోనా మొదలైనప్పటి నుంచి భారతదేశంలోని బిలియనీర్ల సంపద రోజుకు 121 శాతం లేదా రూ. 3,608 కోట్లు పెరుగుతూనే ఉంది. దేశంలోని 100 మంది అతి సంపన్నుల మొత్తం సంపద రూ.54.12 లక్షల కోట్లకు చేరుకుంది, అంటే ఇది మొత్తం ఒక ఏడాదిన్నర కేంద్ర బడ్జెట్‌కు సమానమన్నమట.

### బీసీల దగ్గర 9% శాతమేనా ?

ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా బలంగా ఉన్న ఉన్నత వర్గాల సంపద అటూ దేశంలోను, ఇటూ రాష్ట్రంలోనూ అనూహ్యంగా రోజురోజుకు పెరుగుతూనే ఉంది. రాష్ట్రంలో దాదాపుగా 10 శాతం ఉన్న ఓసీల వద్ద సుమారు 89 శాతం సంపద ఉండటం విశేషం. రాష్ట్రంలో 60 శాతం పైగా జనాభా గల బీసీల వద్ద కేవలం 9 శాతం మాత్రమే ఉండటం ఆశ్చర్యకరం. 2013లో 17.8 శాతం సంపదను కలిగి ఉన్న బీసీలు 2022 సంవత్సరం వచ్చే నాటికి 9 శాతం సంపదను మాత్రమే కలిగి ఉండటం ఆలోచించదగ్గ విషయం. ఇందుకు ప్రధాన కారణం బీసీలు కేవలం శ్రామిక వర్గాలుగానే జీవనం కొనసాగించడం, ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వాలు ఏ మాత్రం సహకరించకపోవడం సరికదా ఉచితాల మాయలో భ్రమలో బీసీలను ఓటు బ్యాంక్ యంత్రాలుగానే చూడ టం, సామాజికంగా, ఆర్థికంగా, ఉద్యోగ అవకాశాలు కనీస స్థాయిలో కల్పించలేకపోవడం. అందుకే బీసీలు ఆర్థిక సమానత్వానికి కనుచూ పు మేరలో కానరావడం లేదు. బీసీలు రాజ్యాంగ పరమైన లక్ష్యానికి అనుగుణంగా ఎలాంటి ప్రతిఫలాలను కూడా అందిపుచ్చుకోలేకపోతున్నారు. బీసీల సంపద పెరగకపోగా మరింతగా తగ్గుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు, రాజ్యాధికార అంశాలపై బీసీల ఆవేదనలో అర్థం ఉందనే విషయాన్ని సబ్బండ వర్గాలు ముఖ్యంగా పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం పదేపదే చెప్పడాన్ని అధికార పక్ష నేతలు అర్థం చేసుకోలేకపోవడం ఎంత మాత్రం మంచిది కాదు.

### ఎస్సీల దగ్గర 2.6 శాతం.. ఎస్టీల లెక్కే లేదు..

తెలంగాణ సంపదలో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు కూడా జనాభాకు అనుకూలమైన ఆర్థిక భాగస్వామ్యం లేదు. గణాంకాల ప్రకారం 2013లో 1.8 శాతం సంపదను, 2020లో 4.1 సంపదను కలిగి 2022 వచ్చేసరికి మళ్లీ 2.6 శాతానికి దిగజారిపోయారు. బీసీలతో పోల్చుకుంటే వారి స్థాయిలో ఎస్సీలు బీసీలంతగా ఆర్థికంగా వెనుకబడి లేకపోయినప్పటికీ, జనాభా స్థాయి పరంగా వారికి తగిన ఆర్థిక ప్రాధాన్యత లభించడం లేదు. ఇక సంపద జాబితాలో ప్రామాణికంగా తీసుకునే స్థాయిలో ఎస్టీ కులాలు లేకపోవడం మరింత విచారకరం. సంపదలో బీసీలతోపాటు వెనుకబడిన ఎస్సీలు, ఎస్టీలు, సామాజిక, ఉద్యోగ, రాజకీయ పరంగా అవకాశాలు పొందుతున్నప్పటికీ ఆర్థికంగా మాత్రం అనుకున్న స్థాయిలో ఎందుకు ఎదగలేక పోతున్నారో ప్రభుత్వ పెద్దలు గ్రహించాలి. స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ, బడ్జెట్ పత్రాలలో భారీ కేటాయింపుల గారడీ ఉన్నప్పటికీ, కింది స్థాయిలో ఆర్థిక సమానత్వం అలాగే ఉండిపోవడాన్ని ప్రభుత్వ పెద్దలు గ్రహించలేక పోవడం గమనార్హం.

### రాష్ట్రం వచ్చాక..

తెలంగాణ రాష్ట్ర సాధనలో వెనుకబడిన కులాల ఎంత కీలకమో అందరికీ తెలుసు. 90 శాతానికి పైగా బీసీ కులాల బిడ్డలే పోరాడి ప్రాణాలు కోల్పోయారు. కానీ పోరాడి తెచ్చు కున్న తెలంగాణలోనూ నేటికీ వాళ్ల కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిలో ఏ మాత్రం మార్పులు రాలేకపోయాయి. తెలంగాణ రాక ముందు 2013లో బీసీల సంపద 17.8 శాతం వరకు ఉండేది. తెలంగాణ వచ్చిన 2014లో 20 శాతం సంపదతో బీసీల వాటా కొంత పెరిగినట్టు అనిపించినా.. ఆ తర్వాత ఆ పెరుగుదల శాతం ఎక్కువ కాలం నిలువలేదు. మళ్లీ 2022 నుంచి బీసీల సంపద ప్రతి ఏటా తగ్గడం మొదలైంది. మొత్తంగా చూస్తే దాదాపు బీసీల సంపద భాగస్వామ్యం 9 శాతం వద్దనే నిలిచిపోయింది. బీసీలు ఈ స్థాయిలో దిగజారిపోతున్నా ఓసీల సంపద మాత్రం గణనీయంగా పెరుగుతోంది. 2013లో 80.3 శాతంగా ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 78.1కి పడిపోయి, తిరిగి 2022 ఏడాది వచ్చే సరికల్లా 88.4 శాతం భారీ సంపదను కలిగి ఉన్నారు. సుమారు పదేళ్ల కాలంలో ఓసీలు దాదాపు 10 శాతం సంపదను వృద్ధి చేసు కుంటే.. ముఖ్యంగా బీసీలు మాత్రం దాదాపుగా 8 నుంచి 9 శాతం సంపదను కోల్పోవడం బాధాకరం.

# ట్రంప్ గెలుపుపై ఇంత ఆక్రోశమా?




అమెరికా అధ్యక్ష పీఠంపై కూర్చునే వ్యక్తి ఆలోచనలతో ప్రపంచ రాజకీయ దిశ మారుతుందని చాలామంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకు కారణాలు లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో అమెరికా రాజకీయాలను శాసించే అధ్యక్షుడు సమర్థుడు, స్థిర చిత్తుడు దృఢ చిత్తుడు కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అవసరాన్ని అమెరికాలోని దేశభక్తి కలిగిన ఓటర్లు గుర్తించారు. అందుకే ట్రంప్‌ను భారీ మెజార్టీతో గెలిపించారు. అయితే, మీడియా హౌస్‌లు, పేపర్లు, ఛానళ్లు ఇంటర్నెట్ సైట్లు మొత్తంగా ప్రజా తీర్పు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌కు అనుకూలంగా ఉందని ఊదరగొట్టాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే వాటి నిజస్వరూపం బట్టబయలైంది. కమలా హారిస్ భారతీయ సంతతికి చెందిన మహిళ అని, ఈ ఎన్నికలలో ట్రంప్ గెలిస్తే-భారతీయ వలసదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని, హెచ్‌వన్‌బి వీసాల జారీలో నిబంధనలు కఠిన తరమవుతాయని డెమొక్రటిక్ పార్టీ చేతుల్లోని లెఫ్ట్ మీడియా చేసిన ప్రచారాన్ని భారతీ య అమెరికన్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఎన్ని కల ఫలితాలు తెలియజేస్తున్నాయి. కమలా హారిస్ తల్లి శ్యామలా గోపాలన్ భారతీయ సంతతికి చెందినప్పటికీ, ఆమెకు గానీ, ఆమె కూతురు కమలా హారిస్‌కు గానీ భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల పట్ల, భారతీయ జీవన విలువల పట్ల సదాభిప్రాయం లేదనే విషయం తెలిసిందే. భారతీయ అమెరికన్లకు కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే 370 ఆర్టికల్ రద్దు విషయంలో మోడీ ప్రభుత్వంపై భారతదేశ భద్రతకు వ్యతిరేకంగా జో బైడెన్, కమల హారిస్ ద్వారా నడపబడే డెమొక్రటిక్ పార్టీ ప్రభుత్వం నోరు పారేసుకోవడం, బంగ్లాదేశ్ లోని హిందువులపై జరిగిన మారణకాండను డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా కమలా హారిస్ ఖండించకపోవడం, అదే సమ యంలో భారతీయులు తనకు అత్యంత ఆప్తులని, బాంగ్లాదేశ్‌లో హిందువులపైన జరిపిన దాడులను తాను ఖండిస్తున్నట్లు ట్రంప్ చెప్పిన మాటలను భారతీయ అమెరికన్ ఓటర్లు బాగా నమ్మారు.

### ఓటర్ల తీర్పుపై ఇంత అక్కసా?

ఇక ట్రంప్ గెలుపును జీర్ణించుకోలేని భారతదేశంలోని లెఫ్ట్ మీడియా, మోడీ వ్యతిరేక మీడియా, విదేశీ ఎన్జీవోల ఆర్థిక సహకారం అందుతున్న సంస్థలు తప్పుడు వ్యాఖ్యలతో వ్యాసాలు రాయడంలో తలమునకలై ఉన్నాయి. అమెరికా ఓటర్ల నిర్ణయం అమాయకమని, అనాగరికమని, అమెరికా దేశ ప్రజాస్వామ్యం గజిబిజిగా ఉందని వాపోవడంలో దాగి ఉన్న మర్మం ఏమిటి అని దేశ హితాన్ని కోరే భారతీయ మేధావులు ప్రశ్నిస్తున్నారు. సహజంగా ఏ దేశ ఓటర్లైనా ఆ దేశ భద్రతను, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, తగిన పార్టీని, తగిన అభ్యర్థిని ఎన్నికల్లో ఎన్నుకుంటారు. అమెరికన్ ఓటర్ల నిర్ణయం ఆ దేశ భద్రతకు అనుకూలంగా ఉంది. ఈ విషయంలో భారతదేశంలోని మీడి యా ప్రతినిధులు ఆక్రోశం, ఆందోళన ఎందుకు వ్యక్తం చేస్తున్నట్లు? భారతదేశంలో మే నెలలో లోక్‌సభకు జరిగిన ఎన్నికలను, నవంబర్ 5వ తేదీన జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలను పోలు స్తూ, ఇండియాలో మోడీని గెలిపించిన ఓటర్లూ, అమెరికాలో ట్రంప్‌ను గెలిపించిన ఓటర్లూ ఒకే కోవకు చెందిన అనాగరికులని దుర్వ్యాఖ్యలు చేయడంలో బిజీగా ఉన్న వారి మానసిక స్థితి ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది.

### మూడోసారి గెలుపు కూడా గిట్టదా?

అమెరికన్ ఓటర్ల నిర్ణయాన్ని అట్లా ఉంచితే, మూడవసారి మోడీ ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడంలో ఈ దేశ హితాన్ని కోరే ఓటర్లు ఎంతో నిబద్ధతను, నిజాయితీని, హేతు బద్ధతన ప్రదర్శించారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దు చేస్తుం దని, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వబడుతున్న రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని, నిమ్నవర్గాలపై దాడులు పెరుగుతాయని ఇలా అనేక తప్పుడు ప్రచారాలు కాంగ్రెస్ పార్టీ నాయకులూ, దాని మిత్రపక్షాల నాయకులు చేసినప్పటికీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమికి అధికారం అందని ద్రాక్ష పండులా మిగిలిపోయింది. పైగా ఇండియా కూటమి అనేక ఉచిత పథకాల హామీలను ఓటర్ల ముందు ఉంచింది. పైగా కుల విభజన చేసి, కులాల వారిగా రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఊదరగొట్టింది. అయినప్పటికీ ఆ కూటమిని భారతీయ ఓటర్లు తృణీకరించారు.

### గెలుపుపై అవాకులు చవాకులు పేలొద్దు!

వాస్తవంగా హిందుత్వమే జాతీయ విధానంగా ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీకి వ్యతిరేకంగా ముస్లింలు, క్రైస్తవులు, కుల పిచ్చి ముదిరిన హిందువులు సంఘటితమవుతారు. ఈ ఎన్నికల్లో అదే జరిగింది. కాబట్టి ఇండియా కూటమికి 230 సీట్లు వచ్చాయి. కుల పరంగా విడిపోయిన హిం దూ సమాజం ఓటర్లను నమ్ముకుని, మూడవసారి బీజేపీకి 240 సీట్లు సాధించి, మిత్రపక్షాల సహా యంతో అధికారంలోకి రావడం ఆషామాషీ విషయం కాదు. ఆ పార్టీకి పోలైన ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే, 2019కీ 2024కు 0.6 శాతం ఓట్లు మాత్రమే వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసంతోనే 63 లోక్‌సభ సీట్లను కోల్పోయింది. ఒకప్పుడు దేశాన్ని తిరుగులేని అధికారంతో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఉత్తరాది రాష్ట్రాల్లో, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో తుడిచిపెట్టుకుపోయిందనే విష యాన్ని మోడీ వ్యతిరేక మీడియా దాచిపెట్టడం మీడియా పక్షపాతానికి ప్రబల నిదర్శనం. ఇక చివరగా శత్రువు మిత్రుడు శత్రువు అనే చాణుక్య నీతిని మనదేశంలోని మోడీ వ్యతిరేకులు బాగా వంట పట్టించుకుని, ట్రంప్ గెలుపుపై అవాకులు చవాకులు పేలడం, అమెరికా ఓటర్ల నిర్ణయాన్ని తప్పు పట్టడం సంస్కార హీనతగా, బుద్ధిహీనతగా పరిగణించబడుతుంది.

## శ్రీవారి భక్తులకు శుభవార్త.. ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు



**అమరావతి,:** తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులకు టీటీడీ సంతోషకరమైన వార్త ప్రకటించింది. శ్రీవారిని దర్శించుకోవడానికి ఆఫ్‌లైన్ టికెట్లను తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. ఈ కొత్త కౌంటర్‌ను టీటీడీ అదనపు కార్యనిర్వాహక అధికారి వెంకయ్యచౌదరి బుధవారం ప్రారంభించారు. భక్తులు ఇప్పుడు ఈ ప్రత్యేక కౌంటర్ ద్వారా రోజుకు 900 టికెట్లను ఆఫ్‌లైన్‌లో పొందవచ్చు. ఇప్పటికే ఉన్న కౌంటర్‌లో వర్షాకాలంలో భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులను టీటీడీ గుర్తించి, సమయానికి నిర్ణయమైన సౌకర్యాలను అందించాలనే ఉద్దేశంతో ఈ కొత్త కౌంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్యచౌదరి మాట్లాడుతూ, గతంలో టికెట్ కేటాయింపులో 3 నుంచి 4 నిమిషాలు పడేవని, ఇప్పుడు ఈ సమస్యను పరిష్కరించడానికి అప్లికేషన్‌లో మార్పులు చేయడం వల్ల భక్తులకు టికెట్లు ఒక నిమిషంలోనే ఇవ్వబడుతాయన్నారు. అలాగే, భక్తులు ఐదు కౌంటర్లలో సులభంగా టికెట్లు కొనుగోలు చేయగలరు అని ఆయన వివరించారు. ఈ చర్యతో భక్తులు మరింత సౌకర్యవంతంగా, వేళ్లిచ్చిన సమయానికి టికెట్లు పొందగలుగుతారు.

## కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదు..



**హైదరాబాద్, :** కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది మా డిమాండ్ అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశాం. సీఎం విచారణ కోరారా? అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలను, అసమర్థత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు. కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదన్నారు. వారి హయాంలో ప్రధాని తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు. కానీ గ్రామస్తుల మీద అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన. ఆయన తన ప్రజలతో మాట్లాడాలని తెలిపారు. మహారాష్ట్ర, ఝూర?ండ్ లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందన్నారు. ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందన్నారు.

## రాష్ట్రంలో ఏం జరిగినా బీఆర్ఎస్ కుట్ర ఉందని ప్రచారం చేస్తున్నారు..



**హైదరాబాద్, :** రేష్ట్రంలో ఏం జరిగినా బీఆర్ఎస్ కుట్ర ఉందని ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జైల్లో నరేందర్‌రెడ్డిని కలిసిన హరీష్ రావు. రేవంత్ రెడ్డికి మేం భజన చేయాలా.? అని మండిపడ్డారు. పట్నం నరేందర్ రెడ్డిని కుట్రపూరితంగా అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. ప్రతిపక్షనేతగా నరేందర్ రెడ్డి రైతులకు మద్దతు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో ఏం జరిగినా బీఆర్ఎస్ కుట్ర ఉందని ప్రచారం చేస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి కుట్ర కేసులో అరెస్టై నిన్న చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలుకు చేరుకుని హరీష్ రావు ములాఖాత్ అయ్యారు. ఈ సందర్భంగా చర్లపల్లి జైలుకు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పట్నం నరేందర్ రెడ్డికి ఈ కుట్ర కేసుతో ఏమీ సంబంధం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రజా వ్యతిరేకత కొడంగల్ నుండే ప్రారంభమయ్యిందన్నారు. ఉద్యమాలు, కేసులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదన్నారు. అన్యాయంగా పేద ప్రజల భూములు లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. అక్రమంగా నరేందర్ రెడ్డిని అరెస్టు చేసినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తిరుగుబాటు కొడంగల్ నుండే ప్రారంభమయ్యింది అన్నారు.

## పరిశ్రమలు పెట్టాలని చేసేది ప్రభుత్వ వైఫల్యమా..
### కేటీఆర్‌కు భట్టి కౌంటర్..



పరిశ్రమలు పెట్టాలని చేసేది ప్రభుత్వ వైఫల్యమా? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. అధికారం కోల్పోయినప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. అలాంటి చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. వాళ్ళు ప్రజల సమస్యల కోసం ఏనాడు సచివాలయానికి రాలేదన్నారు. ఎప్పుడు ప్రభుత్వాన్ని అట్లా కూల్చాలి, ఇట్ల కూల్చాలని చూస్తున్నారని తెలిపారు. ఇది దుర్మార్గపు చర్య అన్నారు. ప్రభుత్వానికి ప్రతిపక్షాలు ప్రజా స్వామ్యయుతంగా సహకరించాలన్నారు. పరిశ్రమ లు పెట్టాలని చేసేది ప్రభుత్వ వైఫల్యమా? అన్నారు. నిరుద్యోగుల కోసమే ప్రత్యేక తెలంగాణ ను తెచ్చుకున్నామన్నారు. రైతుల కోసం 18వేల కోట్లు ఋణమాఫి చేసినామని అన్నారు. పంట నష్టం రైతులు ప్రమాదవశాత్తు చనిపోతే వాళ్లకు ఇన్సూరెన్స్ చెల్లించడం వైఫల్యమా? అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. కొంతమంది కులగణన జరగకుండా చూస్తున్నారని తెలిపారు. కులగణన జరిగితే పూర్తి స్థాయి అవశాలు వస్తాయి కదా! అని తెలిపారు. కులగణన ఫుల్ బాడీ టెస్ట్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు. నెహ్రూ జయంతి సందర్భంగా భట్టి మాట్లాడతూ. నెహ్రూ గురించి కొంతమంది తప్పుడు ప్రచారం మంచిదన్నారు. భారత దేశ స్వాతంత్రం కోసం నెహ్రూ అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపాడన్నారు. స్వతంత్ర సంగ్రహం గురించి తెలుసుకుంటే మంచిదన్నారు.

# వాలంటరీ రిటైర్మెంట్‌కు ఎవరు అర్హులు?




ప్రభుత్వ సర్వీసులోకి ప్రవేశించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందులో ప్రవేశించగానే ఉద్యోగ విరమణ తేదీ ఖరారు చేయబడి ఉంటుంది. అయితే కొంత మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ కన్నా ముందే వివిధ రకాల కారణాల వల్ల ముందే ఉద్యోగ విరమణ చేయుటకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇటువంటి ఉద్యోగ విరమణను స్వచ్ఛంద ఉద్యోగ విర మణ అంటారు. అయితే, స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు ఎవరు అర్హులు? ఎంత సర్వీసు కలిగి ఉండాలి? తదితర అంశాల పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు, డిడివోలకు కనీస అవగాహన కలిగి ఉండాలి.

### మూడు నెలల ముందు నోటీస్ ఇస్తేనే..

సవరించిన పెన్షన్ నియమావళి-1980 లోని రూల్ 43 ప్రకారం, ఉద్యోగి కొన్ని షరతులకు లోబడి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయుటకు ప్రభుత్వం అనుమతించింది. ఉద్యోగి కనీసం ఇరవై సంవత్సరాలకు తగ్గకుండా అర్హత గల సర్వీసు పూర్తిచేసి ఉంటేనే స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు అర్హులు. జీవో 130 తేదీ 21.3.1992 ప్రకారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అభీష్టం తెలియజేస్తూ ఉద్యోగి మూడు నెలల ముందుగా నియామకపు అధికారికి ముందస్తు సమాచారం ఇవ్వవలసి ఉంటుంది. అప్పుడే డీడీవో అనుమతించవచ్చు. క్రమశిక్షణా చర్యలు, న్యాయ విచారణలు అపరిష్కృతంగా ఉంటే స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు అవకాశం లేదు. రూల్ 43(5) జీవో 360 తేదీ- 31.12.1984 ప్రకారం పెన్షన్ లెక్కిం చడం కోసం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగికి ఐదు సంవత్సరాలు మించకుండా అర్హతగల సర్వీసుకు కలుపుతారు. మెడికల్ సర్టిఫికెట్ ఆధారంగా తీసుకున్న సాధారణ సెలవు ఇతరత్రా తీసుకున్న అలాంటి సెలవులు అర్హత గల సెలవులుగా పరిగణించబడవు. కానీ రాష్ట్రంలో గానీ, రాష్ట్రం వెలుపల గానీ దేశం వెలుపల గానీ ఉన్నత విద్యను అభ్యసించడానికి స్టయిఫండ్ తప్ప ఇతరత్రా ఏ విధమైన చెల్లింపులు స్వీకరించకుంటే అట్టి కాలం అర్హత గల సర్వీసుగా పరిగణించబడుతుంది.

### కావాల్సిన సర్టిఫికేట్లు..

1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్‌లోని రూల్ -43 సబ్ రూల్ -3 ప్రకారం, లీవ్ నాట్ డ్యూలో ఉన్న ఉద్యోగి ఉద్యోగంలోకి తిరిగి రాకుండా స్వచ్ఛంద పదవి విరమణతో వెళ్లడానికి అనుమతిస్తే సెలవు మొదలైన తేదీ నుండి అమల్లోకి వస్తుంది. ఒకవేళ సెలవు జీతం చెల్లించకుంటే అటు మొత్తం తిరిగి రాబట్టాలి. గైర్హాజరు అయిన ఉ ద్యోగి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ కోసం అభ్యర్థిస్తే, అలాంటి అభ్యర్థనను క్రమ శిక్షణ చర్యలకు లోబడి అంగీకరించవచ్చు. క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసి ఉంటే సదరు ఉద్యోగికి అభియోగ పత్రాలు జారీ చేయవలసి ఉంటుంది. తదుపరి ఉద్యోగి స్వచ్ఛంద పదవీ విరమణ చేసినప్పటికీ క్రమశిక్షణ చర్యలు కొనసాగించే అవకాశం ఉంటుంది. రూల్ 43(5) ప్రకారం గ్రాట్యుటీ 20 సంవత్సరాలకు లెక్కవేస్తారు. కుటుంబ పెన్షన్, కమ్యూటేషన్ సౌకర్యాలు వర్తిస్తాయి. స్వచ్ఛంద పదవీ విరమణ పొందువారికీ కారుణ్య నియామక పథకం వర్తించదు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందువారికి ఎటువంటి వైద్య పరీక్షలు అవసరం లేదు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందే ఉద్యోగ, ఉపాధ్యాయులు నియామక అధికారికి కొన్ని సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుంది. అవి 1. వాలంటరీ రిటైర్మెంట్ ప్రోఫార్మా. 2. నో అలిగేషన్ సర్టిఫికెట్. 3.నాన్ క్లైమింగ్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్దర్ ఇన్ డిపార్ట్మెంట్. 4.మెడికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్. 5.అఫిడవిట్ ఆఫ్ ఫ్యామిలీ మెంబెర్స్. 6.డిక్లరేషన్ ఆఫ్ నో జాబ్ సర్టిఫికెట్ 7.నో డ్యూ సర్టిఫికెట్ 8. క్యాన్సలేషన్ ఆఫ్ స్టడీ సర్టిఫికెట్.

# మహాయుతికి ఉల్లిమంట

### మహారాష్ట్రలో పెరుగుతున్న ఉల్లి ధరలు
### ముంబైలో కిలో రూ.100
### బఫర్ నిల్వలను విడుదల చేసి సరఫరా చేస్తున్నా తగ్గని ధరలు
### ఉల్లి ఎగుమతులపై నిషేధంతో మహా రైతుల నుంచి వ్యతిరేకత



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఉల్లి ధరలు సామాన్యులకు కంటతడి పెట్టిస్తుంటే మరోపక్క ప్రస్తుత మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతిలో భాగమైన అధికార పార్టీ నేతలకు మంట పుట్టిస్తోంది. ఓ పక్క పెరుగుతున్న ధరలతో సామాన్యులు అధికార కూటమి ప్రభుత్వంపై నిప్పులు గక్కుతున్నారు. ఎగుమతులపై నిషేధంతో తమకు గిట్టుబాటు తగ్గిందని రైతులు సైతం గగ్గోలు పెడుతుండటం మహాయుతి కూటమికి సంకటంగా మారింది. దేశీయ అవసరాలకు అవసరమైన ఉల్లిలో 40 శాతం మహారాష్ట్ర నుంచే సరఫరా అవుతుండగా, ప్రస్తుత సీజన్‌లో భారీ వర్షాల కారణంగా ఉల్లి దిగుబడి గణనీయంగా తగ్గింది. దీంతో మహారాష్ట్రలోని నాసిక్, లాసల్‌గావ్ మార్కెట్లకు తరలివస్తున్న ఉల్లి సరకు పరిమాణం బాగా తగ్గిపోయింది. గత సంవత్సరం ఉల్లిసీజన్‌లో ప్రతి రోజూ దాదాపు 2,000 టన్నుల ఉల్లి మార్కెట్‌వ వచ్చింది. అది ప్రస్తుతం 300-400 టన్నుల మధ్య తచ్చాడుతోంది. దీనికి తోడు గత రబీలో సేకరించి పెట్టిన ఉల్లి నిల్వలు పూర్తిగా అడుగంటడం ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. దీంతో గత నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధర కిలో రూ.40-50 నుంచి రూ.90-100కి ఎగబాకింది. దీని ప్రభావం మహారాష్ట్ర ఎన్నికలపై నేరుగా పడుతుందని ముందే పసిగట్టిన బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ధరల కట్టడికి రంగంలోకి దిగింది. ధర మరీ పెరిగిపోకుండా కట్టడిచేసేందుకు 4.7లక్షల టన్నుల బఫర్ నిల్వలోంచి 1.50లక్షల టన్నుల మేర విడుదలచేసింది. దీంతో నాసిక్ నుంచి మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లోని విక్రయ కేంద్రాల్లోకి ఉల్లి సరఫరా సాధ్యమైంది. వీటిల్లో కిలో ఉల్లిని రూ.35కే విక్రయిస్తున్నారు. అయినాసరే ధరల పెరుగుదల ఆగడం లేదు. 'గత రబీ సీజన్‌లోని పాత స్టాక్ దాదాపు అయిపోయింది. కొత్త స్టాక్ ఇంకా మార్కెట్లోకి రాలేదు. ఈ సరఫరా-డిమాండ్ అసమతుల్యత ధర పెరుగుదలకు కారణం. దీన్ని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని మహారాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ధరల ఉరవడిపై మహా వికాస్ అఘాడీ కూటమిలోని కాంగ్రెస్, శివసేన(యూబీటీ) పార్టీలు షిండే సర్కార్‌పై విమర్శలు ఎక్కుపెడుతున్నాయి.

### ఎగుమతుల నిషేధంపై రైతుల్లో ఆగ్రహం

ఉల్లి ఎగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతుల ఆగ్రహానికి కారణమవుతోంది. గడిచిన లోక్‌సభ ఎన్నికల సమయంలో డిసెంబర్ 2023 వరకు ఉన్న ఎగుమతులపై నిషేధాన్ని కేంద్రప్రభుత్వం 2024 మార్చినెల వరకు పొడిగించింది. దీనికి తోడు ఎగమతి సుంకాలను 25 శాతం నుంచి 40 శాతానికి పెంచింది. ఎగుమతి ఆంక్షలు తమ జీవనోపాధిని దెబ్బతీశాయని మహారాష్ట్ర రైతుల ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. ఉల్లి సాగు అధికంగాఉండే ధూలే, దిండోరి, అహ్మద్‌నగర్, పుణె, నాసిక్‌లలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయితే మహారాష్ట్ర నుంచి ఎగుమతులను నిషేధించిన కేంద్రం తమ పార్టీ ఏలుబడిలో ఉన్న గుజరాత్ నుంచి మాత్రం ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని నిర్ణయించడంతో మహారాష్ట్ర రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ కారణంగానే ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో 12 ఎంపీ స్థానాల్లో మహాయుతి కూటమి ఓటమిని చవిచూసిందని విశ్లేషణలు వెలువడ్డాయి. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సైతం లోక్‌సభ ఎన్నికల్లో మహాయుతి పేలవ ప్రదర్శన వెనుక ఉల్లి రైతుల ఆగ్రహం ఉందని అంగీకరించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం మహారాష్ట్రలోని ఉల్లి రైతుల కంటే గుజరాత్‌లోని ఉల్లి రైతుల గురించే పట్టించుకుంటోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఉల్లి మంట నుంచి బయట పడేందుకు పాలక కూటమి ఎలాంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటుందన్న దానిపైనే ఎన్నికల్లో సామాన్యులు, రైతుల సానుకూల, ప్రతికూల ఓటింగ్ సరళి ఆధారపడిఉంటుందని తెలుస్తోంది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో.. కుటుంబ కథాచిత్రం!

### బరిలో భారీగా నేతల బంధుగణం




మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సకుటుంబ, సపరివార కథా చిత్రాన్ని తలపిస్తున్నాయి. ఠాక్రేల నుంచి పవార్ల దాకా అనేక కాకలు తీరిన రాజకీయ కుటుంబాల నుంచి బోలెడంత మంది ఎన్నికల బరిలో నిలిచారు. బాబాయ్, కొడుకులు, తండ్రీ కూతుళ్లు, మామ, అల్లుళ్లు, చివరకు భార్యాభర్తలు కూడా పోటీ పడుతున్నారు. కనీసం ఐదు అసెంబ్లీ స్థానాల్లో దగ్గరి బంధువులే అమీతుమీ తేల్చుకుంటున్నారు!

### పవార్ వర్సెస్ పవార్

బారామతి అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం పవార్ వర్సెస్ పవార్‌గా ఉంది. ఎన్సీపీ (ఎస్పీ) నుంచి రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ మనవడు యుగేంద్ర పవార్ బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తన పెదనాన్న, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌తో ఆయన పోటీ పడుతుండటం విశేషం. ఇక్కడ ఏకంగా ఏడుసార్లు నెగ్గిన చరిత్ర అజిత్‌ది. ఆయన తమ్ముడు శ్రీనివాస్ పవార్ కుమారుడు యుగేంద్ర. శరద్ పవార్‌కు ఆయన అత్యంత సన్నిహితుడు. బారామతిలో పవార్ వర్సెస్ పవార్ ఇది రెండోసారి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అజిత్ భార్య సునేత్రను శరద్ పవార్ కుమార్తె సుప్రియా సులే ఓడించారు.

### భార్యాభర్తల సవాల్

ఛత్రపతి శంభాజీనగర్‌లోని కన్నడ్ అసెంబ్లీ స్థానం ఏకంగా భార్యాభర్తల నడుమ ఆసక్తికర పోరుకు వేదికైంది. శివసేన అభ్యర్థి సంజనా జాదవ్‌పై ఆమె భర్త హర్షవర్ధన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వీరిద్దరూ రాజకీయ కుటుంబాల నుంచే వచ్చారు. హర్షవర్ధన్ మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే దివంగత రైభాన్ జాదవ్ కుమారుడు. ఇక సంజన సీనియర్ బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి రావుసాహెబ్ దన్వే కుమా ర్తె. హర్షవర్ధన్ 2009లో రాజ్ ఠాక్రేకు చెందిన మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) తరఫున కన్నడ్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. 2014లో శివసేన టికెట్‌పై మరోసారి విజయం సాధించారు. మరాఠా కోటా ఉద్యమంపై ప్రభుత్వం ఉదాసీనతను నిరసిస్తూ 2018లో రాజీనామా చేశారు. భార్యాభర్తలిద్దరూ 2019లో విడిపోయినా ఇంకా విడాకులు తీసుకోలేదు. ఇదే విషయాన్ని హర్షవర్ధన్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సంజన మాత్రం తాను వివాహితురాలినేనని పేర్కొన్నారు.

### ఎందరో వారసులు...

శివసేన (యూబీటీ) చీఫ్, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య ఠాక్రే వర్లీ అసెంబ్లీ స్థానాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. సీఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన సిట్టింగ్ రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రా ఆయనకు గట్టి పోటీ ఇస్తున్నారు. బాంద్రా ఈస్ట్‌లో ఆదిత్య మేనమామ వరుణ్ సర్దేశాయ్ వాంద్రేతో దివంగత బాబా సిద్ధిఖీ కుమారుడు జిషాన్ (ఎన్సీపీ) తలపడుతున్నారు. ఎంఎన్ఎస్ నేత రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ముంబైలోని మాహిం నుంచి పోటీ చేస్తున్నారు. ముంబై బీజేపీ చీఫ్ ఆశిష్ షెలార్ వాంద్రే, ఆయన సోదరుడు వినోద్ షెలార్‌బీ మాజీ సీఎం విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ కుమారులు అమిత్, ధీరజ్‌బీ శరద్ పవార్ మనవడు రోహిత్ పవార్ ఎన్సీపీ (ఎస్పీ) మహారాష్ట్ర చీఫ్ జయంత్ పాటిల్ మేనల్లుడు ప్రజక్త్ తాన్పురే, ఎన్సీపీ సీనియర్ మంత్రి ఛగన్ భుజ్‌బల్, ఆయన సోదరుడి కుమారుడు సమీర్ తదితరులు కూడా అసెంబ్లీ బరిలో ఉన్నారు. మోహన్‌రావు హంబర్డే కాంగ్రెస్ నుంచి, ఆయన సోదరుడు సంతుక్‌రావ్ బీజేపీ నుంచి పోటీ చేస్తుండటం విశేషం. గణేశ్ నాయక్ బీజేపీ తరఫున, ఆయన చిన్న కుమారుడు సందీప్ ఎన్సీపీ (ఎస్పీ) అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. విజయ్‌కుమార్ గవిట్ కుటుంబం నుంచి ఏకంగా నలుగురు అసెంబ్లీ బరిలో ఉన్నారు. విజయ్‌కుమార్ బీజేపీ నుంచి, సోదరుడు రాజేంద్ర గవిత్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తుండగా మరో సోదరుడు భరత్, కుమార్తె హీనా ఇండిపెండెంట్లుగా బరిలో ఉన్నారు! బీజేపీ ఎంపీ నారాయణ్ రాణే కుమారులు నితేశ్, నీలేశ్ కూడా అసెంబ్లీ బరిలో దిగారు.

### తండ్రీ కూతుళ్ల పోటీ

గడ్చిరోలి జిల్లా అహేరి నియోజకవర్గం తండ్రీకూతుళ్ల పోటీకి వేదికగా నిలిచింది! ఎన్సీపీకి చెందిన మంత్రి ధర్మారావు బాబా ఆత్రంపై ఆయన కుమార్తె భాగ్యశ్రీ ఆత్రం హల్గేకర్ పోటీ చేస్తున్నారు. మాజీ మంత్రి అంబరీశ్ రావు ఆత్రం స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండటంతో ఇక్కడ ముక్కోణపు పోరు నెలకొంది. లోహా-కంధర్ నియోజకవర్గంలో ఎన్సీపీ అభ్యర్థి ప్రతాప్‌రావ్ పాటిల్ చిక్లీకర్ తన బావమరిది శ్యాంసుందర్ షిండేతో తలపడుతున్నారు. షిండే గతంలో చిఖలీకర్ మద్దతుతోనే అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గడం విశేషం! సిన్ద్‌ఖేడ్ రాజా నియోజకవర్గంలో ఎన్సీపీ (ఎస్పీ)కి అభ్యర్థి రాజేంద్ర షింగ్నే తన మేనకోడలు గాయత్రి షింగ్నేపై పోటీ చేస్తున్నారు. ఆమె అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. నాసిక్‌లోని చాంద్వాడ్ నుంచి బీజేపీ అభ్యర్థి రాహుల్ అహెర్ తన సోదరుడు కేదా అహెర్‌పై బరిలోకి దిగారు.

## ఏఐటియుసి లో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు.....

### కార్మికుల హక్కులను సాధించిన ఘనత ఏఐటియుసి కి ఉంది.....




రామగుండం /నవంబర్ 15(జనం రిపోర్టర్): సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికులు కాసర్ల వెంకటి, ఎన్ బిక్షపతి లకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కండువాలు కప్పి




యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించే సత్తా ఏఐటియుసి కి ఉందని, ఎన్నో హక్కులు పోరాడి సాధించిన ఘనత ఏఐటియుసి కి దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, కే.శ్రీనివాస రావు, ఎం.ఎ.గౌస్, బిట్టి వెంకటేశ్వర్లు, ఆకునూరి శంకరయ్య, దాసరి శ్రీనివాస్, వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, దొంత సాయన్న, సోహెల్, సిద్ధమల్ల రాజు, ఎం.చక్రపాణి, ఏ.వి.ఎస్. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం బాటిల్స్ పట్టుకున్న ఎస్ఐ మాధవరావు




(హనుమంతునిపాడు నవంబర్ 15 జనంరిపోర్టర్ ): హనుమంతునిపాడు మండలం సీతారామాపురం గ్రామంలో అక్రమ మద్యాన్ని అమ్ముతున్న వ్యక్తిని స్థానిక ఎస్ఐ కే. మాధవరావు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఆ గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న నాగులూరి నారాయణమ్మ భర్త శ్రీను 10సారా శిసాలు అక్రమ మద్యం కలిగి ఉండటంతో రోజు వారి తనిఖిలలో భాగంగా ఆమెను అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ కే మాధవరావు తెలిపారు.ఈ సందర్భంగా మీడియాకు ఆయన సమాచారం అందించారు. ఆమే పై కేసును నమోదు చేసి శనివారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు

## వృద్ధుల నడుమ శివరామన్న జన్మదిన వేడుకలు



హసన్ పర్తి మండలం నవంబర్ 15 జనం రిపోర్టర్: వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ జన్మదినం సందర్భంగా పలివేల్పుల లోని లార్డు వృద్ధాశ్రమంలో మరియు హన్మకొండ లోని సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ యొక్క జన్మదిన వేడుకలకు వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై వృద్దులకు పండ్లు, బ్రెడ్ మరియు భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంక హరిబాబు, రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, శశికాంత్, చిర్ర రాము, గడ్డం అరుణ్ - వరుణ్, చల్లా సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





అమరావతి,కాకినాడ జిల్లా , జగ్గంపేట,జనం రిపోర్టర్,నవంబర్ 15: రాష్ట్ర సచివాలయంలో టీటీడీ బోర్డు మెంబర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. చంద్రబాబు నాయుడుతో తనకు ఉన్న అనుబంధాన్ని చిత్ర రూపంలో మేమంటూ గా అందించి శ్రీవారి లడ్డు ప్రసాదం చంద్రబాబుకు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా చంద్రబాబు జ్ఞాపికలో ఉన్న ఫోటోలు ఒక్కొక్కటిగా తిలకించి ఎప్పుడు ఎక్కడ తీయించుకున్న విషయాలను నెహ్రూ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసులో నాకు ఆ భగవంతుడు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేయాలని ఈరోజు ఆయనను కలవడం జరిగిందని ఆయనతో గత 40 సంవత్సరాలుగా నాకున్న అనుబంధాన్ని చిత్ర రూపంగా తీర్చిదిద్ది ఒక ఫోటో ఫ్రేమ్ లో నిక్షిప్తం చేసి అందించామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

# ఓట్ల వేటలో వాగ్దానవర్షం



మహారాష్ట్రలో ఎన్నికల పర్వం ఇప్పుడు కాక పుట్టిస్తోంది. ఈ 20న జరగనున్న ఎన్నికల కోసం ఇటు బీజేపీ సారథ్యంలో అధికార 'మహాయుతి' కూటమి, అటు కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్ష 'మహా వికాస్ ఆఘాడీ' (ఎంవీఏ)... రెండూ సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు వరాల జల్లు కురిపిస్తున్నాయి. దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రంలో ఇప్పుడు ఉచితాల పోరు సాగుతోంది. గృహాలకు 100 యూనిట్ల మేర కరెంట్ ఉచితం, గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఆడపిల్లలకు ఉచిత టీకాకరణ, మహిళా ఉద్యోగులకు ప్రతి నెలా రెండు రోజులు ఋతుక్రమ సెలవుల లాంటి గ్యారెంటీలతో ఎంవీఏ ముందుకొచ్చింది. ఫలితంగా మహాయుతి సైతం మరింత ఎక్కువ వాగ్దానాలు చేయక తప్పలేదు. దాంతో, ఎన్నికల మేనిఫెస్టోలు కలకలం రేపుతున్నాయి. ఖజానాపై భారం రీత్యా పథకాల సాధ్యాసాధ్యాలపై చర్చ మొదలైంది. దేశాభివృద్ధికి ఉచితాల సంస్కృతి ప్రమాదకరమన్న మోదీ సొంతపార్టీ బీజేపీ సైతం 'మహా'పోరులో ప్రతిపక్షం బాట పట్టక తప్పలేదు. అయితే, వైరిపక్షం వాగ్దానాలు సాధ్యం కావంటూ ప్రతి పార్టీ పక్కవారిపై ఆరోపణలు చేయడమే విడ్డూరం. మహిళలు, రైతులు, విద్యార్థులు - నిరుద్యోగులైన యువతరం, సీనియర్ సిటిజన్లు... ఇలా వివిధ వర్గాలను లక్ష్యంగా చేసుకొని ఇచ్చిన పోటాపోటీ హామీలు అనేకం. సమాజంలోని వెనుక బడిన వర్గాలను పైకి తీసుకురావడానికీ, అవసరంలో ఉన్నవారికి చేయూత అందించడానికీ సంక్షేమ పథకాలను హామీ ఇవ్వడం, వాటిని చిత్తశుద్ధితో అమలు చేయడం తప్పు కాదు, తప్పనిసరి కూడా! అయితే, ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అమలు చేయడానికి వీలే కాని వాటిని హామీ ఇచ్చినప్పుడే అసలు సమస్య. అధికారంలో ఉండగా అవసరార్థులను పట్టించుకోకుండా, తీరా ఎన్నికల వేళ మేని ఫెస్టోలతో మభ్యపెట్టాలనుకోవడం మరీ దారుణం. ఎన్నికల వాగ్దానపత్రాలపై విమర్శలు వస్తున్నది అందుకే. ఆర్థికభారం సంగతి అటుంచితే, స్త్రీలకు తప్పనిసరి ఋతుక్రమ సెలవు లాంటివి పని ప్రదేశాల్లో వారికే ప్రతికూలంగా మారే ప్రమాదముందని జూలైలో సుప్రీమ్ కోర్ట్ అభిప్రాయపడింది. అయినా, ఆ అంశాన్ని పార్టీలు చేపట్టడం విచిత్రమే. పని గంటల్లో వెసులుబాటు, వర్క్ ఫ్రమ్ హోమ్ తదితర ప్రత్యామ్నాయాలను పట్టించుకోకుండా, జపాన్, స్పెయిన్, ఇండొనేసియా లాంటి చోట్ల ఆదరణకు నోచుకోని పద్ధతిని తెస్తామని హామీ ఇవ్వడం ఒకింత ఆశ్చర్యకరం. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన ఓటరు వర్గంగా మహిళలు మారిన సంగతిని పార్టీలు గుర్తించాయి. స్త్రీలు స్వీయ నిర్ణయంతో ఓట్లేస్తున్న ధోరణి పెరుగుతోందనీ గ్రహించాయి. అందుకే, 4.5 కోట్ల మంది మహిళా ఓటర్లున్న మహారాష్ట్రలో రెండు కూటములూ వారిని లక్ష్యంగా చేసుకున్నాయి. లడకీ బెహిన్ యోజన కింద ఇస్తున్న నెలవారీ భృతిని పెంచుతామనీ, స్వయం సహాయక బృందాల్లోని మహిళా సభ్యులకు 'లఖ్‌పతీ దీదీ' పథకంతో చేయూతనిచ్చి, 2027 కల్లా 50 లక్షల మందిని లక్షాధికారిణుల్ని చేస్తామనీ 'మహాయుతి' మాట. ఎంవీఏ కూటమి ఏమో 'మహా లక్ష్మి పథకం' ద్వారా నెలవారీ ఆర్థికసాయం, ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం వగైరా హామీలి స్తోంది. నిజానికి, పశ్చిమ బెంగాల్‌లో కన్యాశ్రీ, మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా యోజన... ఇలా రక రకాల పేర్లతో మహాలక్ష్మి పథకం లాంటివి ఇప్పటికే కొన్నిచోట్ల ఉన్నాయి. ఈ తీపి మాటల్ని అటుంచితే,, మహారాష్ట్రలోని 288 స్థానాలకు గాను రెండు కూటముల పక్షాన కలసి ఈ ఎన్నికల్లో 56 మంది మహిళలే బరిలో ఉన్నారు. లెక్కలు తీస్తే, మొత్తం అభ్యర్థుల్లో స్త్రీల సంఖ్య 10 శాతమే. వెరసి, ఆడవారికి ఉచితాలిచ్చి ఓటర్లుగా వాడుకోవడమే తప్ప, చట్టసభల్లో సరైన భాగస్వామ్యం కల్పించడంలో పార్టీలకు ఆసక్తి లేదు. మహిళా రిజర్వేషన్లను పైకి ఆమోదించినా, ఆచరణలో ఇదీ దుఃస్థితి. పార్లమెంట్‌కు అతిపెద్ద సంఖ్యలో రాజ్యసభ సభ్యుల్ని పంపే రాష్ట్రాల్లో రెండోది అయినందున మహారాష్ట్ర ఎన్నికలను బీజేపీ కీలకంగా భావిస్తోంది. బలవంతపు మతమార్పిడులకు వ్యతిరేక చట్టం చేస్తామంటూ కాషాయపార్టీ హిందూత్వ కార్డును విసురుతుంటే, ఓబీసీలు గణనీయంగా ఉన్న రాష్ట్రమైనందున కులగణన, ఉద్యోగాల రిజర్వేషన్లలో 50 శాతం పరిమితి ఎత్తివేత లాంటి మాటలతో ఎంవీఏ సామాజిక న్యాయం నినాదాన్ని భుజానికి ఎత్తుకుంది. ఇక, విభజనవాద నినాదాలైన 'బటేంగే తో కటేంగే' (హిందువులు విడిపోతే నష్టపోతాం), 'ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే' (కలసివుంటే భద్రంగా ఉంటాం) మధ్య రైతాంగ సమస్యలు, రైతుల ఆత్మహత్యలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వగైరా అసలు అంశాలు వెనక్కిపోవడమే విషాదం. స్థూలంగా 6 జోన్లయిన మహారాష్ట్రలో ఆర్థికంగా వెనకబడ్డ విదర్భ, మరాఠ్వాడా, ఉత్తర మహా రాష్ట్ర ప్రాంతానికీ - రెండు, మూడు రెట్లు తలసరి ఆదాయం ఎక్కువుండే ముంబయ్, థానే - కొంకణ్, పశ్చిమ మహారాష్ట్రలకూ మధ్య ఆలోచనలో తేడా ఉంటుంది. మొత్తం స్థానాల్లో నాలుగోవంతు పైగా సీట్లలో ఎప్పుడూ హోరాహోరీ పోరే. అలాగే, మూడోవంతు పైగా స్థానాల్లో విజేత మెజారిటీ కన్నా మూడోస్థానంలో నిలిచిన అభ్యర్థి ఓట్ షేర్ ఎక్కువ. కాబట్టి, ఫలితాల అంచనా అంత సులభం కాదు. రాష్ట్రాన్ని పాలించేది ఎవరన్నది ఒక్కటే కాదు... ఉద్ధవ్ ఠాక్రే, శిందే వర్గాలలో ఎవరిది అసలైన శివసేన అన్నదీ ప్రజలు ఈ ఎన్నికల్లో తీర్పునివ్వనున్నారు. వాగ్దానపర్వంలో ఏ పార్టీని ఎంత నమ్మిందీ చెప్పనున్నారు. తక్షణ ఆర్థిక సహాయం పట్ల గ్రామీణ ఓటర్లు ఆకర్షితులయ్యే అవకాశం కనిపిస్తోంది కానీ, వచ్చే ఏడేళ్ళలో రూ. 2.75 లక్షల కోట్ల అప్పు తీర్చాల్సిన రాష్ట్రంలో రేపు ఏ కూటమి అధికారంలోకి వచ్చినా తమ హామీలను అమలు చేయగలుగుతుందా అన్నది ప్రశ్న.

# ధాన్యం కొనుగోళ్లేవి..





రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు సకాలంలో అమ్ముడుపోకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఉహించుకుంటేనే భయమేస్తున్నది.నాలుగు నెలలపాటు కంటికి రెప్పలా కాపాడుకుని నాలుగు పైసలు ఇంటికి తెచ్చుకోవడానికి ఎన్ని వ్యయప్రయాసలు పడాలో ఒక్క రైతులకే తెలుసు. విత్తనాలు వేసే దగ్గర నుంచి పంట కోత వరకు అప్రమత్తంగా లేకపోతే అంతే సంగతులు. వెనుకట ధాన్యం ఇంట్లోని గుమ్మిలో నిండుగా ఉంటే సంక్రాంతి పండుగ ఘనంగా చేసుకునే ఆనవాయితీ. విత్తనాలు నకిలీ, పురుగు మందులు నకిలీ, ఎరువులు నకిలీ, దానిపైనా అలివిగాని యాంత్రీకరణ రైతును కుంగదీస్తున్నది. అంతా బాగుంది అనుకునేలోపే అకాల వర్షాలు పంటలను కబలిస్తున్నాయి. ఇప్పుడు వానాకాలం. దాదాపు 80 శాతం పంటలు పొలాల నుంచి కళ్లాలకు చేరాయి. రాష్ట్రంలో కొన్ని చోట్ల కోతలు ఇప్పటికే పూర్తికాగా, మరి కొన్ని ఇంకా జరుగుతూనే ఉన్నాయి. సాక్షాత్తు కొనుగోళ్ల విషయంలో సర్కారు ఉమ్మడి జిల్లాల వారిగా ఐఏఎస్ అధికారులను నియమించినా పరిస్థితి చక్కబడలేదు. రైతులు కళ్లాలు, మార్కెట్ యార్డుల దగ్గర రోజుల తరబడి వేచిఉండక తప్పని దుస్థితి. వరికోతలు పూర్తయినా కొనుగోళ్లు మాత్రం ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కిలా ఉంది. వ్యవసాయాధికారులు నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. పంటల కోతల ప్రారంభం నుంచే కొనుగోళ్లకు సన్నాహాలు చేయాల్సిన సర్కారు, అవి దాదాపు పూర్తయినా వేగం పుంజుకోలేదు. దీంతో కళ్లాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం వానలకు తడిసి ముద్దవుతున్నది. కొన్నిచోట్ల మొలకెత్తే పరి స్థితి. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియోకాన్ఫరెన్స్ పెట్టినా, పౌర సరఫరాల శాఖతో మంత్రి సమీక్షలు చేసినా పరిస్థితి కొలిక్కి రాలేదు. కళ్లాలు, మార్కెట్ యార్డుల్లో కనీస సౌకర్యాలు లేవు. రైతులకు సర్కారు సరఫరా చేయాల్సిన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అవసరాలకు అనుగుణంగా అందుబాటులో లేవు. అలాగే ఒక్కసారి రైతు ధాన్యం విక్ర యించాక, దాని బాధ్యత ఇక సర్కారుదే. అక్కడి నుంచి రవాణా చేసు కోవాల్సింది అధికారులే. ధాన్యం కొనలేమంటూ మిల్లర్లు చేతులేత్తేస్తే ఇటు వ్యవసాయ శాఖ, అటు పౌరసరఫరాల శాఖ ఏం చేస్తు న్నట్టు? యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? తగినంత మేర యంత్రాంగాన్ని ఏర్పాటు చేసు కోవాల్సిన బాధ్యత సర్కారుదే కదా? ఇప్పటికే పెట్టుబడులందక ప్రయివేటు వడ్డీలు తెచ్చి అష్టకష్టాలు పడుతున్న రైతాంగాన్ని, ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు కొనుగోళ్లల్లో జరుగు తున్న ఆలస్యం నష్టం చేస్తున్న మాట వాస్తవం కాదా? మనది వ్యవ సాయ ప్రధానమైన రాష్ట్రమైనా, రైతులు తమ ఉత్పత్తులను అమ్ము కోవడానికి పడే అవస్థలెన్నో. రాష్ట్రంలోని 276 యార్డులున్నాయి. ప్రధాన కేంద్రాలైన వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, జమ్మికుంట, కేసముద్రం, జగిత్యాల, మహబూబాబాద్ తదితర మార్కెట్లో ద్వారా ఏడాదికి రూ.120 కోట్లు వస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అలాగే ఆయా యార్డుల్లో ధాన్యం నిల్వ కోసం గోదాముల్లేవు. స్థలాలు ఉన్నా నిర్మాణం చేపట్టలేదు. గత బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం అదే పరిస్థితిని కొనసాగి స్తుందా? కేవలం 54 యార్డుల్లోనే ఎలక్ట్రానిక్ తరహా విధానం అమలవుతుండటం గమనార్హం. కొన్ని చోట్ల వే బ్రిడ్జిలు లేవు. మరికొన్ని చోట్ల ఉన్నా, అవి పనిచేయవు. కొనుగోలు కేంద్రాలు ఎన్నున్నా, పని జరగకపోతే రైతల కేంటి ప్రయోజనం? తొలిసారిగా 91.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకు న్నామని ప్రభుత్వం గొప్పగా చెబుతున్నది. కానీ ఆచరణేది రైతులు సున్నిత మనస్కులు అంటూనే కొను గోళ్లకు సరిగ్గా ఏర్పాట్లు చేయకుండా వారి మనస్సును నొప్పిస్తున్నది. పండిన ప్రతి గింజనూ కొంటామంటూనే అందుకు తగ్గట్టుగా సన్నాహాలు చేయకపోవడం దారుణం. గతంలో అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని సర్కారు అంటున్నది, మంచిదే. మరి ప్రత్యామ్నాయ ఏర్పాట్లేవి? కేవలం సన్నాలకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తూ, దొడ్డు బియ్యానికి ఇవ్వకపోవడాన్ని రైతులు తప్పుబడుతున్నారు. అక్టోబరు మొదటి వారంనుంచే కొనుగోలు చేస్తామన్న పౌరసరఫరాల శాఖ మంత్రి, ఇప్పటికీ కొనుగోళ్ల వేగాన్ని పెంచడంలో విఫలమయ్యారు. ఇది నిజంగా రైతులను వంచించడమే.



## అన్నవరం సత్యదేవుడు గిరిప్రదక్షిణలో టిఫిన్స్, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ ఉచితంగా అందించిన భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి





అన్నవరం, జగ్గంపేట , జనం రిపోర్టర్,నవంబర్ 15: అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న రత్నగిరి ప్రదక్షణ కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజాము నుండి కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట రుచి హొటల్స్ అధినేత పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆటోలు వ్యాన్ల లలో టిఫిన్స్, కూల్ డ్రింక్స్, మంచినీళ్ల బాటిల్స్ అన్నవరం తరలించి అక్కడ భక్తులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు టీటీడీ పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో రత్నగిరి ప్రదక్షిణ కార్యక్రమం పాల్గొన్న భక్తులకు టిఫిన్స్, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్ అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో మా మిత్ర బృందం కూడా వచ్చి భక్తులకు టిఫిన్స్ ,మంచినీళ్లు, కూల్ డ్రింక్స్ అందజేయడంలో సహాయ సహకారాలు అందించారని ఆ సత్య దేవుడి దివ్య ఆశీస్సులు తో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని తెలియజేశారు.కబేలాలుకు వెళ్లే గోవులను సంరక్షించి గోవులను పూజించాలని సనాతన ధర్మం పాటిస్తూ ధర్మ మార్గంలో నడవాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ముచ్చుపల్లి వీర్రాజు, కురుమల్లి శ్రీను, రెడ్డి సాయి, ప్రసాద్, బాబి, భారతీయ ధర్మ పరిషత్ సేవకులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక జగ్గంపేట, మర్రిపాక లలో రెండు జంటలకు 40,000 అందుచేత





కాకినాడ జిల్లా,జగ్గంపేట /నవంబర్ 15(జనం రిపోర్టర్): నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు సొంత నిధులు అందజేస్తున్నారని ఎస్వీఎస్ అప్పలరాజు మారిశెట్టి భద్రం అన్నారు.పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని వారు తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్వయంగా వివాహ వేదిక వద్ద పెళ్లి అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని అన్నారు. జగ్గంపేట మండలం జగ్గంపేట కు చెందిన పడాల సత్య కుమార్ వారి కుమార్తె పడాల స్వాతి సందాసి రాజేష్ మర్రిపాకకు చెందిన వజ్రంగి అర్జునుడు వారి కుమార్తె నవ్యశ్రీ ,రాండి కుమార్ వివాహ వేడుకకు హాజరై జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కులు రెండు జంటలకు 40 వేల రూపాయలు అందజేశారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి, పడాల బాలాజీ జగ్గంపేట, మర్రిపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com